నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని కృష్ణకాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీధర్, ఛైర్మన్ విద్య, డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, డీన్ ఉపేందర్, గౌతమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-నకిరేకల్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆకుల మల్లయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఆ పార్టీ నాయకులు సందర్శించి ఎర్రజెండాను కప్పి జోహార్లు అర్పించారు. జోహార్లు అర్పించిన వారిలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, వంటిపాక కృష్ణ, వంటపాక అంబేద్కర్, ఏర్పుల తాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయ ప్రతినిధి



సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని పెట్టుబడిదారి విధానానికి విసిగిపోయి ప్రపంచ ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్గొండ లోని కోటిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఆ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుదారి విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమనిఅన్నారు. రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల అమెరికాలో నూతనంగా ఏర్పడిన ట్రంప్ ప్రభుత్వం భారతీయులను దేశం నుంచి గెంటి వేస్తుంటే భారత ప్రధాని నరేంద్ర మోడీ వారితో సన్నిహిత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంటున్నామని మరొక చెప్పుండడం ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు ఇటీవల కాలంలో శ్రీలంకలో పెట్టుబడుదారి దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి కమ్యూనిస్టుల పాలనను కోరుకున్నారని అందులో భాగంగానే శ్రీలంక అధ్యక్షునిగా కమ్యూనిస్టు నాయకుడు దేశ అధ్యక్షుడు అయ్యారని గుర్తు చేశారు. అందుకే భారతదేశంలో కూడా రాబోయే కాలంలో దేశాన్ని పరిపాలిస్తున్న పెట్టుబడుదారి విధానానికి కొమ్ముకాసే నాయకుపై ప్రజలు విసిగిపోయి కమ్యూనిస్టుల పాలన కోరుకోవడం జరుగుతుందని తెలిపారు సమాజంలో దోపిడీ దౌర్జన్యాలకు పీడనలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకై సాంఘిక అణిచివేతకు గురయ్యే ప్రజల తరఫున కమ్యూనిస్టులు పోరాడుతున్నారని సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం సోషలిజమే మార్గమని కమ్యూనిస్టులు చేసే ప్రజాపోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు .స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) అన్ని గ్రామాల్లోనూ సర్పంచ్ ఎంపీటీసీలుగా పోటీ చేయాలని ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై కరపత్రాలు ముద్రించి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆందోళనలను నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, సయ్యద్ హషం, చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.







రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సవ్యంగా నిర్వహించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ,వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులతో తన చాంబర్లో సమావేశమై కౌంటింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు విధానం, తదితర అంశాలపై వివరించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏర్పాటు చేయనున్న టేబుళ్ల , చెల్లుబాటు అయ్యే ఓట్లు, కానీ ఓట్ల గుర్తింపు, తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్ఓ జె. శ్రీనివాస్, అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.

మహిళలు చదువుకుంటే ఏదైనా సాధిస్తారు

మహిళలు చదువుకుంటే ఏదైనా సాధిస్తారని ఇలా త్రిపాఠి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు చదువుకోవాలని, ఐకమత్యంగా ఉండాలని అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఇంటి పనులు చేస్తూ టైలరింగ్ నేర్చుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఇందుకు పుస్తకాలను బాగా చదవాలని, తాను సైతం తెలంగాణ ఉద్యమంపై అవగాహన కోసం అనేక పుస్తకాలు చదివానని తెలిపారు. కాగా దుర్గాభాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలు కుట్టు మిషన్లు నేర్చుకునేందుకుగాను మిషన్లు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, 30 మందికి కుట్టు మిషన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు . ఆమె వెంటజిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం ప్రకటించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం శనివారం తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పోరాటంతో వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోదీ తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలతో వ్యవసాయరంగం నిర్వీర్యమై రైతులు మరింత నష్టపోతారని తెలిపారు. దీనిపై దేశవ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. వీటిని రద్దు చేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించినా ఆచరణలో అమలు కావడంలేదన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శ్రామిక ప్రజలకు, ప్రధానంగా రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రవేటీకరణ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పంట బీమా పథకం అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, ఏక కాలంలో రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి వ్య యంపై 50శాతం అదనంగా కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో రైతులు ఏకమైతే మోడీ ప్రభుత్వం పతనం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దోంగరి వెంకన్న భీమగాని గణేష్, సైదులు శ్రీను యాదయ్య బిక్షమయ్య అండాలు పూలమ్మ అచ్యుత్ పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల



రైతాంగ సమస్యల పై రాజీలేని పోరాటాలు చేస్తున్న తెలంగాణ రైతు సంఘంలో రైతులు సభ్యులుగా చేరాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో శనివారం రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం చేసి మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించటం లో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, రైతు సంఘం మండల నాయకులు నెలికంటి నర్సింహ, పంది నరేష్,అరూరి శంభయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు సుర్కంటి మోహన్ రెడ్డి, యాదిరెడ్డి, లింగారెడ్డి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణకార సంఘం జిల్లా కోశాధికారిగా రమేష్ చారి

నవతెలంగాణ -చండూరు

నల్లగొండ జిల్లా స్వర్ణకార సంఘం కోశాధికారిగా చండూర్ వాస్తవ్యులు కటకం రమేష్ చారి ని రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి ,రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కుల చంద్రశేఖర్ , జిల్లా అధ్యక్షులు రాచకొండ గిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి గోవర్ధన చారి జిల్లా స్వర్ణకార సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం విశ్వకర్మ కమ్యూనిటీ హాల్ నలగొండ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కటకం రమేష్ చారి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన చండూరు మండల స్వర్ణకార సంఘం సభ్యులకు, జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కి ధన్యవాదములు తెలియజేస్తూ స్వర్ణకార వృత్తిదారుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

జెర్రిపోతుల భిక్షమయ్య గౌడ్ మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-చండూరు



మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జెర్రిపోతుల భిక్షమయ్య ప్రజాసంఘాలలో చురుకుగా పాల్గొని గీత కార్మిక సంఘం కూలి సంఘాల్లో పాల్గొని ముందు నడిచినటువంటి కామ్రేడ్ బిక్షమయ్య అకాల మరణం పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం దశదినకర్మల కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి నల్గొండ జిల్లా కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఎ వారి పెద్ద కుమారుడు అయిన జెర్రీపోతుల ధనంజయ గౌడ్ పార్టీలో చండూరు మండల కార్యదర్శిగా పనిచేస్తూ చురుగ్గా పాల్గొంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాడని ఆయన సహకారంతో ముందుకు నడిచేవాడని వారు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జరిపోతుల ధనంజయ, నాయకులు చిటిమల్ల లింగయ్యనరసింహ బల్లెం స్వామి, ఇరటి వెంకన్న, బొమ్మరగొని యాదయ్య, నారపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తి చంద్రశేఖర్‌ను పరామర్శించిన బత్తుల ఉషయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చిరుమర్తి చంద్రశేఖర్ (శర్మ)ని శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి ,మాజీ ఎంపీటీసి బొడిగ నరసింహ, యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య ,తదితరులు పాల్గొన్నారు.

రోగులకు తక్కువ ధరలో..
కార్పొరేట్ వైద్యాన్ని అందించాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రోగులకు తక్కువ ధరలోనే కార్పొరేట్ వైద్యాన్ని అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి అన్నారు .శనివారం పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి ప్రారంభించి మాట్లాడారు .పట్టణంలో అత్యంత ఆధునిక వసతులతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయటం వల్లమిర్యాలగూడ ప్రాంత వాసులకు కార్డియాలజీ ,గ్యాస్ట్రో ఎంట్రాలజీ ,నెఫ్రాలజీ న్యూరాలజీ ,వంటి అతి ముఖ్యమైన వైద్య సేవలు మిర్యాలగూడలో అందుబాటులోకి వస్తున్నాయని దీనిని మిర్యాలగూడ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ లోకి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ పిడుగురాళ్ల మాచర్ల నరసరావుపేట తదితర ప్రాంతాల్లో ఐదు బ్రాంచీలు ఏర్పాటు చేశామని ఇక్కడ ఆరో బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మిర్యాలగూడలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు .ఈ ఆస్పత్రిలో ఈఎస్ఐ కార్డు ఉన్నవారికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. రెడ్డి ల్యాబ్ ,బిహెచ్ఇఎల్ ఉద్యోగులకు కూడా వైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రి అంకాలజిస్ట్ డాక్టర్ పద్మజలోకిరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో అత్యంత ఆధునిక వసతులతో డాక్టర్ అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం మిర్యాలగూడ ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఎండి డాక్టర్ అంజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు హేతావత్ శంకర్ నాయక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి శేఖర్ రెడ్డి డాక్టర్ అంజిరెడ్డి రివర్ ఆస్పత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

ఆటో బోల్తా -ఒకరు మృతి

- 9మందికి గాయాలు
- 108లో మిర్యాలగూడ ప్రభుత్వాస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-నిడమనూరు



ప్రమాదం లో గాయపడిన వారు ..

కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తాపడిన ఘటన శనివారం మండల పరిధిలోని వేంపాడ్ శివారులో జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలం కోమటి గూడెం గ్రామానికి చెందిన కూలీలు ఆటో లో మండలం లోని పెద్ద గూడెం గ్రామానికి మిరపతోటలో పని చేసేందుకు ఉదయం సుమారు 8గంటల సమయం లో బయలు దేరారు. మండల పరిధిలోని వేంపాడు శివారు వద్ద మూలమలుపు వద్దకు రాగానే మిర్యాలగూడ నుండి హాలియా వైపు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేసే సమయంలో ఆటో పాల్టీ కొట్టి చెట్ల మధ్యలో ఇరుక్కుపోయి ఆగిపోయింది .ఈ ఘటనలో


ఆటోలో సుమారు 15మంది ప్రయాణిస్తుండగా 9మందికి గాయాలయ్యాయి. ఒకరు మృతిచెందారు. వెంటనే అక్కడ ఉన్న స్థానికులు 108కి ఫోన్ చేయగా గాయపడిన వాళ్ళను మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మేకల రాములమ్మ, అనుముల సుజాత,జొన్నగడ్డ మౌనిక, గజ్జి కలమ్మా, గజ్జి జ్యోతి నక్క శ్రీలత, సైదమ్మా, మౌనిక ఉన్నారు. వీరిలో మేకల రాములమ్మ(55) 108లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితివిషమించడంతో మృతి చెందింది. మిగతా కొంత మంది మహిళలకు స్వల్పగాయలయ్యాయి. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రుణమాఫీ పై... గందరగోళం

- జాబితాలో పేరున్నా మాఫీ కావట్లేదు
- రైతుభరోసా,రుణమాఫీ కోసం రైతుల అవస్థలు
- రుణమాఫీ పై క్లారిటీ ఇవ్వని అధికారులు
- రోజుల తరబడి ఎదురుచూపులు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షల లోపు రైతు రుణాలు మాఫీ చేస్తాం అనగానే రైతుల కళ్ళల్లో ఆశలు చిగురించాయి.ప్రభుత్వం వచ్చాక షరతులతో కూడిన రుణమాఫీ పెట్టడం,రుణమాఫీలో జాప్యం జరగడం రైతులు కొంత నిరాశకు లోనవుతున్నారు.ఇంకా పలు గ్రామాలలో పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదు.వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం 75 శాతం రుణమాఫీ పూర్తి అయిందని తెలుపుతున్నారు.రైతుబంధు సాయం అందక,రుణమాఫీ కాక రైతులు బ్యాంకుల చుట్టూ,వ్యవసాయ అధికారుల చుట్టూ తిరిగి నిరాశ చెందుతున్నారు

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలో మొత్తం 18 గ్రామపంచాయతీలు ఉన్నాయి. దాదాపు 90 శాతం జనాభా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది 33 వేల ఎకరాలలో పత్తి,10 వేల ఎకరాల్లో వరి,5 వేల ఎకరాలలో ఇతరత్రా పంటలు పండిస్తున్నారు.మండల పరిసర ప్రాంత ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం. మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన గ్రామ సభల సందర్భంగా గ్రామపంచాయతీల నోటీసు బోర్డులపై వ్యవసాయ శాఖ అధికారులు రుణమాఫీ జాబితా లిస్టును పేస్ట్ చేశారు. కానీ ఆ లిస్టులో పేరు ఉన్న రైతులు బ్యాంకు వద్దకు వెళ్లి అడగగా లోన్ మాఫీ కాలేదంటూ బ్యాంక్ అధికారులు సమాధానం చెబుతున్నారని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలోని ఓ గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ కు సంబంధించి160 మంది రుణమాఫీ రైతుల జాబితా లిస్టు గ్రామపంచాయతీలో ఉంది కానీ అందులో దాదాపు 80 శాతం రైతులకు రుణమాఫీ డబ్బులు పడలేదు.వ్యవసాయ శాఖ అధికారులను అడిగితే ఆ లిస్టు కరెక్ట్ కాదని సమాధానం చెబుతున్నారని రైతులు వాపోతున్నారు.

రుణమాఫీ పై క్లారిటీ లేదు

రుణమాఫీపై ఒక స్పష్టమైన సమాచారం లేదు.అసలు ఏ ప్రాతిపదికన రుణమాఫీ చేస్తున్నారనేది వ్యవసాయ శాఖ అధికారులు గాని,బ్యాంకు వారు కాని రైతులకు ఒక స్పష్టమైన వివరణ ఇవ్వటం లేదు. ఒకవేళ రేషన్ కార్డ్ ఆధారంగా ఇస్తే.గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డు లేక చాలామంది ఉమ్మడి కార్డులోనే కొనసాగుతున్నారు.సగానికి పైగా రైతులకు సపరేట్ రేషన్ కార్డులు లేవు.సరే అట్లాగైనా ఉమ్మడి రేషన్ కార్డు ప్రాతిపదికన రెండు లక్షల లోపు మాఫీలో తలా కొంత మాఫీ అయితదా అంటే అది లేదు.ఒకవేళ రుణమాఫీ అర్హతకు లోన్ ఇంట్రస్ట్ రెగ్యులర్ గా పే చేస్తున్నవారికి మొదటి ప్రాధాన్యతిస్తున్నారంటే దానిపైన కూడా బ్యాంక్ అధికారులు ఒక స్పష్టత ఇవ్వటం లేదు.వ్యవసాయ శాఖ అధికారులేమో రుణమాఫీ లిస్టు పూర్తిగా పై స్థాయి నుండే వస్తుందని తమకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెబుతున్నారు.రుణమాఫీ పై ఎటు తేల్చుకోలేక బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ రైతులు రోజుల తరబడి తిరుగుతూనే ఉన్నారు.

రుణం చెల్లించాలంటూ ఒత్తిడి

బ్యాంకు రుణం చెల్లించాలంటూ సంబంధిత బ్యాంకు అధికారులు తమను ఒత్తిడికి గురి చేస్తున్నారని పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.పలుమార్లు నోటీసులు జారీ చేస్తున్నారని.మాఫి వస్తుందో రాదో తెలియదు. ఫస్ట్ లోన్ కట్టమని ఇంటికి వచ్చి మరి ఒత్తిడి చేస్తున్నారని అంటున్నారు. అంతేకాకుండా బ్యాంకు లావాదేవీలు జరగకుండా అకౌంట్ ను లాక్ చేస్తున్నారని, తద్వారా పదో,పాతికో అకౌంట్లో ఉన్న సొమ్ము సాధారణ అవసరాలకు ఉపయోగించు కోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ కాక,కొత్త రుణం పొందలేక,రైతుబంధు సాయం అందక పెట్టుబడి ఖర్చులు పెరిగి ప్రస్తుతం రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి
ఏర్పుల యాదయ్య , సీపీఐ(ఎం) మండల కార్యదర్శి



మండలంలో రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదు.రుణమాఫీ పై ప్రభుత్వానిది ఒక స్పష్టమైన ప్రకటన లేదు.అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి షరతులు లేకుండా 2 లక్షల లోపు బ్యాంకు రుణం కలిగిన రైతులకు రుణమాఫీ చేయాలి.

రుణమాఫీ 75 శాతం పూర్తయింది
హేమలత (మండల వ్యవసాయ శాఖ అధికారి)

మండలంలో 75 శాతం రైతులకు రుణమాఫీ జరిగింది.కొన్ని బ్యాంకులో టెక్నికల్ ఇష్యు వల్ల రైతులకు రుణమాఫీ జరగలేదు.రుణమాఫీ ఏ ప్రాతిపదికనిస్తున్నారో మాకే ఒక క్లారిటీ లేదు.రుణమాఫీ జాబితా మేము తయారు చేయడం లేదు పై స్థాయి నుండే వస్తుంది.రుణమాఫీ,రైతుబంధు కోసం రైతులు నిత్యం ఆఫీసు వద్దకు వస్తున్నారు.సమస్యను పై స్థాయి అధికారులకు తెలియజేయడం జరిగింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

తీగల గిరిధర్ రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శనివారం శాలు వాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఆదర్శ రెడ్డి సంఘం అధ్యక్షులు కోమరవెల్లి విఠల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సాబాది వాసుదేవరెడ్డి, కార్యదర్శి బద్దం లింగారెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, యాస నారాయణ రెడ్డి, ఇమ్మారెడ్డి మల్లారెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, చీదుమల్ల గంగారెడ్డి, యాస శ్రీనివాస్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్ రెడ్డి,బూరెడ్డి మధుసూదన్ రెడ్డి,బండారి రవీందర్ రెడ్డి, యాస చంద్ర శేఖర్ రెడ్డి, కోమటిరెడ్డి అమృత రెడ్డి, యాస సత్తిరెడ్డి,యాస సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3న సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశం

- పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-కోదాడటౌన్

ఈనెల 3న సూర్యాపేట పట్టణంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో సీపీఐ(ఎం) జిల్లా స్థాయి విస్తృత సమావేశం ఉంటుందని, సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు శనివారం ఒక ప్రకటనలో కోరారు. సమావేశానికి ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో జిల్లావ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహించేందుకు ఈ సమావేశంలో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి జిల్లాలోని పార్టీ శాఖ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు ప్రజాసంఘాల జిల్లా కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రంజాన్ మాసం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- సోదరభావం తో పండుగ జరుపుకునేందుకు అందరూ సహకరించాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పవిత్రమైన రంజాన్ మాసం ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లు పై అధికారులతో, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 2 నుండి మొదలయ్యే రంజాన్ మాసం సందర్భంగా ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డు లలో మసీదు,ఈద్గాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని, మురికి కాల్వలో ఉన్న చెత్త తొలగించి దోమలు లేకుండా స్ప్రే చేయాలని, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వీధి దీపాలు వెలిగేలా చూడాలని, అధికారులకి సూచించారు. ముస్లిం ఉద్యోగులు రంజాన్ మాసంలో ఉపవాసం చేయుటకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మినహాయింపు ఇవ్వాలని అధికారులకి సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు కాపాడుకొనుటకు, ట్రాఫిక్ నియంత్రణ కొరకు పోలీస్ శాఖ అధికారులు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ కబరస్తాన్ లో పిచ్చి చెట్లు తీపించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశం లో అదనపు ఎస్పీ నాగేశ్వరావు, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, డి యం హెచ్ ఓ కోటాచలం, ఆర్డీఓ లు వేణుమాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, డిఎస్పీ రవి, మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు, ఇమామ్ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నెలవంక దర్శనం.. రంజాన్ మాసం ప్రారంభం

- నెల రోజుల పాటు ఉపవాసాలు
- ముస్తాబవుతున్న మసీదులు

నవతెలంగాణ-సూర్యాపేట

ముస్లింల పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. శనివారం రాత్రి నెలవంక కనిపించడంతో ఒక్కసారిగా ముస్లిం కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లువెత్తాయి. పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రాత్రి తరావీహ నమాజ్ సందర్భంగా జిల్లాలోని పలు మసీదుల వద్ద సందడి నెలకొంది.ఆదివారం సూర్యోదయానికి ముందు నుండే ఉపవాస దీక్షలు చేపట్టారు. రంజాన్ ఉపవాసాలకు సైరన్ మోగింది. శనివారం రాత్రి ఆకాశాన నెలవంక కనిపించడంతో రంజాన్ ప్రారంభమైనట్లుగా మసీదులలో సైరన్లు మోగాయి. దీంతో రంజాన్ ముబారక్ అంటూ చిన్నలు, పెద్దలు ఆనందంతో ముబారక్ లు చెప్పుకున్నారు. ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు ముస్లింలు సన్నద్ధమయ్యారు. ఉపవాసలతో పాటు ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రంజాన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వ వివిధ శాఖలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. రంజాన్ లో అత్యధికంగా వినియోగించే ఖర్జూరం, ఇతర పండ్ల విక్రయాల కోసం వ్యాపారులు సిద్ధమయ్యారు. రంజాన్ వంటకంగా భావించే హలీం, హరిస్ విక్రయాలకు వ్యాపారాలతో పాటు చిన్న చిన్న హోటల్లు, కూడళ్ల వద్ద కూడా ప్రత్యేక దుకాణములు సిద్ధమయ్యాయి.

రంజాన్ నెల వంకతో.....

హిజ్రీ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం షాబాన్ మాసం ముగిసే చంద్ర దర్శనంతో ముస్లింలు రంజాన్ లోకి అడుగు పెడతారు. నెల రోజుల పాటు రంజాన్ మాసంలో ఉంటారు. ఆ నెల రోజుల పాటు ప్రార్థనలు, దీక్షలో ముస్లింలు నిమగ్నమవుతారు. శనివారం నుండే రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు రాత్రి ఈశా నమాజ్ తర్వాత తరావీహ నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ నెలవంక కనిపించిన రాత్రి నుండి ప్రారంభించి నెల రోజుల తర్వాత తెల్లారి పండగ చేసుకునే ముందు కనిపించే షవ్వాల్ నెలవంకను చూసి ప్రత్యేక ప్రార్థనలను నిలిపివేస్తారు.

ముస్తాబవుతున్న మసీదులు, ప్రత్యేక నమాజులు....

నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నెలకొన్న నేపథ్యంలో జిల్లాలోని మజీద్‌లు ముస్తాబవుతున్నాయి.కొన్ని మజీద్ లలో మరమ్మతులు చేపడుతున్నారు. అదేవిధంగా 500 సంవత్సరాల కిందట నిర్మించిన పెద్ద మజీద్ ను అందంగా తీర్చిదిద్దుతున్నారు. కలర్స్ వేయడంతో పాటు నమాజి లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో మసీదులకు తాళాలు వేయకుండానే రాత్రింబవళ్లు తెరిచి ఉంచుతారు. నమాజు లో ఇమామ్ ద్వారా ఖురాన్ ని పఠించడం పుణ్య కార్యాలు గా భావిస్తారు. మనిషిలో క్రమశిక్షణ ఐక్యత సర్వమానవ , సౌభ్రాతృత్వం, సహనం, దానగుణాన్ని పెంపొందించే మాసం రంజాన్.

మార్కెట్లు కళ కళ......



రంజాన్ మాసంలో అత్యధికంగా వినియోగించే ఖర్జూర పండ్లతో పాటు ఇతర పండ్లు ఫలాలతో ఇఫ్తార్ చేస్తారు. దానికోసం ముస్లింలు ఆయా ఫలాలను ఇఫ్తార్‌కి ముందు మార్కెట్ నుండి తీసుకొచ్చి సిద్ధం చేసుకుంటారు. వివిధ అవసరాల నిమిత్తం గృహాలంకరణ వస్తువులు, ఇంటి ఫర్నిచర్ కొనుగోలు చేసి ఇండ్లను అందంగా తీర్చిదిద్దుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక ప్రార్థనలు ఖురాన్ పఠనం తో మసీదులు కల కలలాడగా... పండ్లు, ఫలాలు, వస్తువులు, దుస్తులతో మార్కెట్లు కళకళలాడుతుంటాయి.

రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు :ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి,మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లు వేర్వేరుగా శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ముస్లిం సోదర, సోదరీమణులంతా ఉపవాసాలను భక్తి, శ్రద్ధలతో నిర్వహి ంచుకోవాలని వారు కోరారు. దాన ధర్మాలకు రంజాన్ మాసం ప్రతీకగా నిలుస్తుందన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ ప్రాంతాలలో నివాస ముంటున్న భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ లు డిమాండ్ చేశారు. పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని పేదలందరికీ ఏడాదికి రూ.12 వేల ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న భూమిలేని పేదలకు మాత్రమే ఈ పథకానికి అర్హులని చెప్పడంలో అర్థం లేదన్నారు. పట్టణంలో ఉన్న నిరుపేదలు పేదలు కాదా అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకొని పట్టణంలో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేసే చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం తహశీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, వట్టే ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, నాయకులు ఏర్పుల సైదమ్మ, నల్ల మేకల రామ్ కుమార్, బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పారేపల్లి మోహన్‌రావు 5వ వర్ధంతి



నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పారేపల్లి మోహన్ రావు 5వ వర్ధంతిని మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యుడు కందగట్ల అనంత ప్రకాష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శేఖర్ రావు మాట్లాడుతూ మోహన్ రావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని, చదువుకునే రోజుల నుండి ఎస్ఎఫ్ఐ ఉద్యమాలో పాల్గొన్నారని, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా హుజూర్‌నగర్ ప్రాంతంలో విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించాడని తెలిపారు. పార్టీ సభ్యునిగా టౌన్ కమిటీ సభ్యునిగా 30ఏండ్లుగా నీతిగా నిజాయితీగా నేరేడుచర్ల గ్రామంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రిక విలేకరిగా సుదీర్ఘకాలం పని చేసిసమాజంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజల పక్షాన నిలబడి పత్రిక ద్వారా సమాజానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ప్రజా సమస్యలను పరిష్కారంలో కృషి చేశారని అన్నారు. నేరేడుచర్ల గ్రామపంచాయతీలో 3 పర్యాయవాలు వార్డు నెంబర్‌గా సీపీఐ(ఎం) నుండి గెలిచి గ్రామపంచాయతీలో పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు. ఆ పార్టీ టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి చిత్తలూరు సైదులు, సీపీఐ(ఎం)టౌన్ కమిటీ సభ్యులు ఎస్ కే ఆఫీస్ మొగిలిచర్ల రుద్రమ్మ సట్టు. శ్రీను, గుర్రం ఏసు, కొండ వెంకటయ్య తాడోజు శ్రీను, గుడుగుంట్ల సాలయ్య కొండ చిన వెంకులు , బుర్రి గోర్ల వెంకటయ్య కొమర రాజు గణేష్ వెంకటయ్య పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం ఖాసిం



నవతెలంగాణ-తుంగతుర్తి

30 ఏండ్ల ఉద్యమ పోరాటంలో ఏబీసీడీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలలో పాల్గొని అమరులైన మాదిగ అమరవీరుల త్యాగం.. మరువలేనిదని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం ఖాసిం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల ఫ్లెక్సీకి పూలమాలలు వేసి వారి త్యాగాలను కొనియాడారు. మాదిగ అమరవీరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఇన్చార్జి కొండగడుపుల శ్రీనివాస్, మిట్టగడపల పురుషోత్తం, మల్లెపాక సాయిబాబా, మల్లెపాక రవీందర్ మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధికార ప్రతినిధి ఇరుగు సురేష్, మండల నాయకులు బొంకూరు నవీన్, గద్దం సోమేశ్వర్, పుల్లూరి అంబేద్కర్,మల్లెపాక శంబయ్య, చింతకుంట్ల సుందర్, మరికంటి భానుప్రసాద్ లు పాల్గొన్నారు.

రైతు సంఘం సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రైతు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి మండల పరిధిలోని చిల్పకుంట్లలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ మండల కార్యదర్శి కూసు సైదులు రైతులు బాణాల మధుసూదన్ రెడ్డి బద్దం ఇంద్రసేనారెడ్డి సామ శ్యాంసుందర్ రెడ్డి చీమల సంతు జటంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి-నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

సువన్ పార్మా కంపెనీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరి ష్కరి ంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సువెన్ ఫార్మా కంపెనీ ఎదుట కార్మికులు చేస్తున్న ధర్నాకు సీఐటీయూ పక్షాన ఆయన మద్దతు తెలియజేసి మాట్లాడారు. గత 20 సవంత్సరాల నుండీ కంపెనీ లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లో వివక్ష చూపుతున్నారని విమర్శించారు. అదేవిధంగా పిఎఫ్ అమలు చేయడం లేదని, గ్రాడ్యూటి ఇవ్వడం లేదని పని దినాలు కుదించారని ఆరోపించారు. గతంలో 600మంది ఉన్న కార్మికులు కొత్తా యాజమాన్యం వచ్చిన తర్వాత 180 వరకు కుదించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మికుల వేతనాలు ఇవ్వకుండా భయట నుండీ రాజకీయ వత్తిడులు నుండీ కాపాడుకునేందుకు లక్షల్లో ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా కంపెనీ లాభాల్లో నడిసేందుకు కార్మికులు అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాంటి కార్మికులకు నెలకు 20 రోజులు కూడ పని ఉండడం లేదన్నారు. రానున్న కాలంలో కార్మికుల పని భద్రత కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాడుతామని నెమ్మాది హెచ్చరించారు.ఈ కార్యక్రమములో లక్ష్మీనారాయణ, వేంకన్న, రవి, నర్సింహ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-చింతలపాలెం

ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై అంతిరెడ్డి శనివారం తెలిపారు. ఇసుకను అక్రమంగా వత్సవాయి మండలం లింగాల గ్రామం వద్ద గల మున్నేరు వాగు నుండి వజీనేపల్లికి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నరన్న సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది తోకలిసి ఎపి 39 ఆర్ జే 8606, ఎపి 39 యుటి 4031 లను పట్టుబడి చేసి, పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని అన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ల పేర్లు గుంజ రాము, లింగయ్య వీరి గ్రామం చిల్లకల్లు. ఇంకా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-చివ్వెంల

చార్లెట్ హోం అనాథ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు జన్మదినం సందర్భంగా దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాంకోటి తండా ఆశ్రమంలో అన్నదానం చేశారు. అనంతరం సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ.... గత 10ఏండ్లుగా డేవిడ్ రాజు ఎంతో మంది అనాధ పిల్లలను చేరదీసి నిస్వార్థ సేవలు అందిస్తూ మానవ సేవయే మాధవ సేవగా నిరంతరం నిస్వార్థ ప్రేమను పంచుతూ పేద ఆడపిల్లలకు వివాహాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, జాటోత్ దాసు నాయక్, జాటోత్ శంకర్ నాయక్, దుర్గం హెప్సిబా, జాటోత్ రంగమ్మ పాల్గొన్నారు.

చంద్రయ్య మృతి కుటుంబానికి తీరని లోటు

నవతెలంగాణ-మద్దిరాల

మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుండాల పెద్ద చంద్రయ్య మృతి ఆయన కుటుంబానికి తీరనిలోటని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. చంద్రయ్య మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల లింగయ్యయాదవ్, బయ్యా లింగయ్య, మాజీ ఎంపీటీసీ బండపల్లి సాగర్, బండపల్లి మహేష్, బండపల్లి చందు, బయ్యా ఆగమల్లు, గణేష్, బండపల్లి జలందర్, తాళ్లపల్లి మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరిచేలకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తిరుమలగిరి

శ్రీరామ్ సాగర్ నీరు అందక ఎండిపోయిన వరి పొలాలకు ఎకరానికి రూ. 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని తక్షణమే శ్రీరాంసాగర్ రెండో దశ కాలువకు నీరు విడుదల చేసి ఉన్న పొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తొండ గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనకల్లు, ఆత్మకూరు, పెనుపహడ్, చివ్వెంల, మునగాల, నడిగూడెం తదితర మండలాలకు చెందిన రైతులు శ్రీరామ్ సాగర్ కాలువ నీటిని నమ్ముకుని అప్పులు చేసి వరి పొలాలు నాట్లు వేశారని నీరు సక్రమంగా రాక చివరి భూములకు నీరందక పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర నిరాశకు గురైనారని పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు కూడా పోయడం లేదని రైతుల ఆశలు ఆవిరి అయ్యి దిక్కు తోచని పరిస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వెంటనే నీటిని విడుదల చేసి పొట్ట మీద ఉన్న పొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని రైతు భరోసా, రైతు రుణమాఫీ 2 లక్షల రూపాయల వరకు వెంటనే అమలు చేసి రైతులను అప్పుల ఊబిలో నుండి బయట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య నారగాని వెంకన్న వెంకటయ్య పాల్గొన్నారు.

ఆత్మ న్యూనత వీడాలి... ఆశయ సిద్ధికి అంకితమవ్వాలి

- డీఎస్పీ గొల్లూరి రవి



నవతెలంగాణ-సూర్యాపేట

విలువైన విద్యార్థి జీవితాన్ని ఆత్మ న్యూ నతకు బలిపెట్టవద్దని, ఆత్మ న్యూనతను విడనాడి అంకితభావంతో లక్ష్యసాధనకు కంకణబద్ధులు కావాలని డీఎస్పీ గొల్లూరి రవి ఉద్బోధించారు. శనివారం స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పీపుల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థినిలకు సర్టిఫికెట్లు ప్రదానం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. యువత ఏదో ఒక నైపుణ్యంలో శిక్షణ పొందాలని, స్వయం ఉపాధి చేసు కోవాలని పేర్కొన్నారు. అన్ని రకాల అవకాశాలను తమకు అనుకూలంగా మలుచుకుని ముందుకు వెళ్లాలని కోరారు. పీపుల్ ఫౌండేషన్ చైర్మెన్‌యాతాకుల సునీల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీల సుక్కి, నీస్ బర్డ్ ప్రాజెక్టు సమన్వయకర్త ఎర్ర శివరాజు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షం నాయక్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, ఎస్ ఎన్ 9 అధినేత జర్నలిస్ట్ షేక్ జానీపాషా, ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్, టీ బీ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాళ్ళ అశోక్‌రావు, వైస్ ప్రిన్సిపల్ ప్రవల్లిక, బీసీ సంఘం నాయకులు వావిళ్ల రమేష్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని మాట్లాడారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులకు డి.ఎస్.పి రవికుమార్, ఇతర ఆహ్వానితులు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం అతిధులను ఘనంగా శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు.

జీవద్వజ ప్రతిష్ఠ వేడుకల్లో.. సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్ దంపతులు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో 3 రోజులపాటు జరగనున్న జీవద్వజ పునర్ ప్రతిష్ఠ వేడుకల్లో భాగంగా మొదటి రోజు శనివారం సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, విజయకుమారి దంపతులు శ్రీ సంతోషిమాత అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు అమ్మవారి ప్రతిమ, శేష వస్త్రం, పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సన్మానించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న జరిగే జీవద్వజ పునర్ ప్రతిష్ఠ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు పబ్బా ప్రకాశరావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, దేవరశెట్టి సోమయ్య, మహంకాళి ఉపేందర్, ముదిరెడ్డి లింగారెడ్డి, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, ఉగ్గం రాములు,జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కక్కి రేని చంద్రశేఖర్, మహిళా భక్తులు కక్కిరేని పద్మ, కర్నాటి సూర్య కళ, మహంకాళి కవిత, గోపారపు స్వరూప రాణి, ముదిరెడ్డి ప్రభావతి ,బచ్చు నీరజ, ఓరుగంటి కరకరత్నం , జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామెల్‌కు బహిరంగ లేఖ

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం



నవతెలంగాణ-నూతనకల్

పొట్ట దశలో ఎండుతున్న వరి పంట పొలాలకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి నీటి సామర్థ్యాన్ని పెంచి నీటిని విడుదల చేసి పంటను కాపాడాలని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్‌కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం బహిరంగ లేఖ రాశారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్ర పహాడ్ దిర్శనపెల్లి గ్రామాలలో ఎండిపోతున్న వరి పంటను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఎమ్మెల్యే సామెల్ తాను ఒక రైతునని తన భూమితో పాటు 20 ఎకరాల సాగుభూమి నీ కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నానని గత ఎమ్మెల్యే వాగులో ఇసుకను చూస్తే నాకు ఇసుక కింద నీరు కనపడుతుందని నీతి వాక్యాలు చెప్పిన సామెల్ ఇసుక మాఫియా చేస్తున్నాడే కానీ రైతుల పొలాలు ఎండిపోయి అనేకమార్లు ధర్నాలు చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిజమైన రైతు అయితే కాలువలను పరిశీలించి సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించి చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించాలని డిమాండ్ చేశారు.. రైతులకు నీళ్ల అందించే బాధ్యత మరిచి ఇసుక మాఫియా చేయడం శోచనీయమన్నారు. రైతు సంక్షేమం కోరుతూ నూతనకల్ ,మద్దిరాల మండలాల్లోని చివరి ఆయకట్టువరకు నీటిని అందించకపోతే రైతులతో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఎండిపోయిన పంటకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి పులసరి వెంకట ముత్యం ,మండల కమిటీ సభ్యులు భోనగిరి లింగయ్య ,బి.రవి, రైతులు పట్నపు శ్రీనివాసరెడ్డి ,దేవిరెడ్డి లింగారెడ్డి ,బండారు రవీందర్ రెడ్డి, బండపల్లి వెంకన్న ,బానోతు భావి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాలు



నవతెలంగాణ-తిరుమలగిరి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ మోడల్ కాలేజీ,తిరుమల సహకార జూనియర్ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో 176 మంది విద్యార్థులు, తిరుమల సహకార జూనియర్ కళాశాలలో 165 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన ప్రశ్నాపత్రాలు శనివారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో కస్టడీయన్ ,చీఫ్ సూపరిండెంట్స్ డాక్టర్ సంజీవ్ కుమార్ మరియు హయగ్రీవ మూర్తి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ దశరథ, మరియు అశోక్, మోహన్, బిక్షం నాయక్, సుధాకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఈనెల ఐదు నుండి జరుగునున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరాయి. కట్టుదిట్టమైన భద్రతతో ప్రశ్న పత్రాలు చేరాయని, వాటిని స్వాధీనం చేసుకొని స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామని సిఎస్ వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ డాక్టర్ ఒగ్గు సతీష్,డి వో శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, కానిస్టేబుల్ గుంజ వెంటేశ్వర్లు పాల్గొన్నారు.

తుంగతుర్తి: ఈనెల 5 నుండి జరగనున్న ఇంటర్ పరీక్షల సెట్-ఎ,సెట్-బి ప్రశ్నా పత్రాలు శనివారం నియోజకవర్గ కేంద్రంలోని తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ఈ పరీక్షలకు ఇంటర్ ప్రథమ సంవత్సరం 559 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం 429 మంది విద్యార్థులు,మొత్తం 988 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో 1. ప్రభుత్వ జూనియర్ కళాశాల,2. గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు.చీఫ్ సూపర్డెంట్లుగా అరుణ శ్రీ, మధుకర్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా వెంకటకృష్ణ,నరేందర్ లు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వేణు, సలీం, తోట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ చిన్నానాయక్

నవతెలంగాణ-రామన్నపేట

యాదాద్రి భువనగిరి జిల్లా డీసీహెచ్‌ఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ చిన్నానాయక్ రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గాఆ అదనపు బాధ్యతలను శనివారం స్వీకరించారు. ఇప్పటివరకు ఆసుపత్రి సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఈశ్వర్‌పై చదువుల నిమిత్తం గాంధీ మెడికల్ కళాశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది డాక్టర్ చిన్నానాయక్‌కు స్వాగతం పలికారు. డాక్టర్ ఈశ్వర్‌కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నానాయక్ మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బి.వీరన్న, శ్రీనివాస్, విజయలక్ష్మి, మాధవాచారి, సిబ్బంది పాల్గొన్నారు.



నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శనివారం, పల్లెపాటి యాదగిరి కూతురు వివాహ వేడుకల్లో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన తన సొంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ ఏమాల ఎలేందర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసిరుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.యాకూబ్, మాజీ వార్డ్ మెంబర్ బేతాళ లక్ష్మయ్య, కాంగ్రెస్ మండలనాయకులు గుజ్జ వెంకటేశం, మైనార్టీ నాయకులు ఎండి.కబీర్ పాల్గొన్నారు.

సంగు రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి విద్యార్థి, సీపీఐ(ఎం) సిద్ధాంతాల కోసం పనిచేసిన సంగు రవన్న ఆశలు ముందు తీసుకెళ్తామని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ తెలిపారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్వర్యంలో సంగు రవీందర్ పదోవర్థంతి నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. భువనగిరి పట్టణంలో ప్రజాసంఘాలలో డీవైఎఫ్ఐ ప్రజానాట్యమండలి, ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేశారన్నారు. విద్యార్థి ఉద్యమాలలోకి, పార్టీలోకి యువకులకు విద్యార్థులను తీసుకు రావడంలో కీలకభూమిక పోషించారన్నారు.శ్రమదోపిడీ లేకుండా పేద ప్రజలను కాపాడడం దోపిడీ లేని రాజ్యంకోసం పనిచేశారన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సెక్రెటరీ సభ్యులు మాటూరు బాలరాజు,కల్లూరు మల్లేశం, సీనియర్ నాయకులు గద్దె నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, వల్దాస్ అంజయ్య, నర్సింహ, రాంబాబు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లయిమ్స్ పూర్తి చేయాలి

- జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు

నవతెలంగాణ-రామన్నపేట

రోజుల తరబడిగా కార్మి కులు కార్యాలయాల చుట్టూ తిరిగి చెప్పులు అరుగు తున్నాయని, వెంటనే పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లయిమ్స్ అన్నింటిని పూర్తి చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు కోరారు. స్థానిక సీఐటీయు మండల కార్యాలయంలో రామన్నపేట పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించి కార్డుతో సంబంధం లేకుండా అనారోగ్యంతో మరణిస్తే రూ.6 లక్షల బీమా అందించాలని డిమాండ్ చేశారు. రాసాల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు దురక నర్సింహ, గోల్లూరి నాగరాజు, గోరిగే మల్లేశం, తరిగొప్పుల వెంకటరెడ్డి, నాగేశ్వర్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



స్వపరిపాలనలో అలరించిన కృష్ణవేణి విద్యార్థులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలో విద్యార్థులు వివిధ పాత్రలలో అలరించారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ వేషధారణలలో తమ పాత్రలకు తగ్గట్టుగా ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించి, తరగతి గదిలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి అందరిని ఆకట్టు కున్నారు. ఈ సుపరిపాలనలో కలెక్టర్‌గా వి. వెంకటరమణ, ఆడిషనల్ కలెక్టర్‌గా జె.చరణ్‌కుమార్, డీఈఓగా హేమశ్రీ, తహసీల్దార్‌గా బి.మహావీర్, ఎంఈఓగా పి.శ్రీజ, కరస్పాండెంట్‌గా వి.వర్షిత, ప్రిన్సిపాల్‌గా కె.ఉషశ్రీ తమ పాత్రలు పోషించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.



అఖండజ్యోతికి ఘనస్వాగతం

నవతెలంగాణ-భువనగిరి

యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు నిర్వహించే అఖండ జ్యోతి ప్రదర్శనకు భువనగిరిలో శనివారం ఘనంగా స్వాగతం పలికారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అఖండజ్యోతి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సద్ది వెంకటరెడ్డి, కరిపే నర్సింగరావు, దిడ్డి బాలాజీ, ఉపేందర్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ నాయకులు తాడూరి నర్సింహ, పిట్టల బాలరాజు, దేవరకొండ నర్సింహాచారి పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జెల్లాభాను శ్రీ, విద్యా శాఖ మంత్రిగా గుండు సాత్విక్, ఎంఎల్‌ఏగా గుడిసె మనోజ్ కుమార్, కలెక్టర్‌గా చిల్ల జస్విత, డీఈఓగా కన్నెబోయినఉషశ్రీ, డిప్యూటీ డీఈవోగా మేడబోయిన లోహిత్, ఎంపీడీవోగా కొంపెల్లి శ్రీహర్షిత, తహసిల్దారుగా అంకిరెడ్డి జస్విక, ఎంఈఓగా కన్నెబోయిన కార్తీక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిడి ఉపేందర్‌జీ మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా వివిధ హోదాల్లో తమ విధులను నిర్వహిస్తూ నేటిబాలలే రేపటిపౌరులన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ చిల్ల ప్రేమలత, పాఠశాల ఉపాధ్యా యులు జి గణేష్, పి గోపాల్ రెడ్డి, కే.కృష్ణ, స్వర్ణలత, సామాజిక కార్యకర్త వేముల సైదులు, మధ్యాహ్న భోజన కార్మికులు సుభద్ర, ధనమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మూసీ పునర్జీవంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మూసీ పునర్జీవం, సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం జరిపి మూసీ శుద్ధికరణ, ప్రక్షాళనపై డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలోని ఎస్ఆర్ఎస్.గార్డెన్‌లో ఆ పార్టీ జిల్లా నాయకత్వస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి జండా ఆవిష్కరణ చేశారు.అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో వీరయ్య ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్భాటంగా తీసుకున్న మూసీ ప్రక్షాళన అనే అంశాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తుందన్నారు.మూసీని ఆధారం చేసుకుని మూసీ ఇరువైపులా జీవిస్తున్న పేద,మధ్యతరగతి ప్రజల నివాస ప్రాంతాలను కూల్చడం సరైనది కాదని, అదేవిధంగా మూసి ఆధారిత ప్రాంతాలలో పెరుగుతున్న పరిశ్రమల కాలుష్యాన్ని నివారించకుండా రోజురోజుకు పెరిగిపోతున్న పరిశ్రమల వ్యర్థాలను మూసీలో కలపడం మూలంగా నీటి కాలుష్యం పెరిగి ప్రజలకు అనేక రకాల చర్మవ్యాధులు, గర్భకోశ వ్యాధులు, క్యాన్సర్ లాంటి అనేక రకాలైన జబ్బులు వస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం మూసీ కాలుష్యం నివారణకు సమగ్రమైన సర్వే చేసి వాటిని నివారణకు అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ పోచంపల్లి ప్రాంతం మొత్తం మూసీ ప్రాజెక్టు ఆధారితంగా రైతులు తమ పంటలను సాగు చేస్తూ జీవిస్తున్నారని, వ్యవసాయం ఆధారపడి కూలీలు, వృత్తిదారులు కూడా అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ శుద్ధీకరణకు అవసరమైన చోట ఈటీపీలు,ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన కోసం రాన్న కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి , అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి, సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల మల్లారెడ్డి, బాత్క భిక్షపతి, నర్సింహ, అశోక్, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.



బస్వాపురం కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

బస్వాపురం ప్రాజెక్టు నుండి భువనగిరి మండలంలో కాలువలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పరిశీలించారు ముత్తిరెడ్డిగూడెం, గచ్చుబాయి, కేసారం, బాలంపల్లి, చందుపట్ల, కుమ్మరి గూడెం, వీరవెల్లి చెరువులను నింపడానికి క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.తాత్కాలిక మరమ్మతులు చేస్తామని గచ్చుబాయి చెరువు నింపడానికి రైతులు సహకరించాలని కోరారు. భూములకు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి కృషి చేస్తానని తెలిపారు. గచ్చుబాయ్ చెరువును నింపడానికి ఆయా రైతులను ఒప్పించి వెంటనే పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థలచైర్మెన్ అవేస్ చిస్తీ, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు చిక్కుల వెంకటేశ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, మాజహర్ బాయ్, శాగంటి రామచంద్ర, పల్లెర్ల యాదగిరి, అవిశెట్టి పాండు, కాయితి వెంకటరెడ్డి, సామల రవీందర్ పాల్గొన్నారు.

కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సేవలు అభినందనీయం

- కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి, ఆట్టి వృత్తిలో ప్రమాదంఅంచున తమ జీవనోపాధిని కొనసాగిస్తున్న గీత కార్మికుల కుటుంబాలకు భరోసా ఇవ్వడం కోసం పోస్టాఫీస్‌లో యాక్సిడెంటలు గ్రూప్ ఇన్సూరెన్స్ 150 మందికి చేయించి బీమా పత్రాలను అందజేసిన కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సేవలు అభినందనీయమని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీ కార్యాలయంలో గ్రామానికి చెందిన 150 మంది గీత కార్మికులకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, కల్లు గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథల సహకారంతో చేయించిన యాక్సిడెంట్ గ్రూప్ ఇన్సూరెన్స్ పట్టా పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ డైరెక్టర్ అతికం గిరి పాల్గొని మాట్లాడుతూ గౌడ సొసైటీలో ఆర్థికంగా వెనుకబడిన పేద మెరిట్ విద్యార్థులకు, పేద కుటుంబాలకు జీవన ఉపాధి కల్పించుటకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. గౌడ సొసైటీలో ఆర్థికంగా వెనుకబడిన మహిళా కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం కోసం, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ పొందడం కోసం, మహిళలకు కుట్టుమిషన్లు అందజేయడం కోసం తమ తండ్రి డాక్టర్ అతికం పాండరి స్మారకార్థం లక్ష రూపాయల చెక్కును సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్యకు అందజేశారు.అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేష్, సంఘం మాజీ అధ్యక్షులు పొన్నగాని జహంగీర్, గ్రామ సంఘం ఉపాధ్యక్షులు నాతిరాజు కార్యదర్శి బొడిగ వెంకన్నడైరెక్టర్లు నాతి బాలరాజు, బత్తిని నర్సయ్య, రంగ స్వామి, పంజాల కృష్ణమూర్తి, బూడిద నాగరాజు,పోతగాని మల్లేష్, బూడిది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాదిగ అమరుల కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

మాదిగ అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామిమాదిగ కోరారు. శనివారం పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులుబాసిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఎంఆర్‌పీఎస్ మండలకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్టుచైర్మెన్ బోయ రామచంద్రం, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్, నాయకులు ఊదరి వెంకటేశ్ మహజన్, గ్యార కిష్టయ్య, ఊదరి నర్సింహ, ఎర్ర శంకర్, ఆరుట్ల లింగస్వామి, బొడ్డు గణేశ్, సుక్క కృష్ణ, యాదగిరి, సృజన్ పాల్గొన్నారు.

రామన్నపేట: ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామన్నపేట మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నకిరకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్ మాట్లాడుతూ అమరవీరుల ఆశయసాధనకు పనిచేస్తు మన వాటా మనకు దక్కే అంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, మండలఇన్‌చార్జి నల్ల స్వామి, కందల దేవేందర్, సీనియర్ నాయకులు వంగాల మారన్న నోముల శంకర్, మేడి స్వామి, మేడి ఆంజనేయులు, కక్కిరేణి రవి, నోముల కృష్ణ, మాదిగ కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి రవి, వివిధ గ్రామ అధ్యక్షులు జానపల లక్ష్మణ్, గాదె ప్రభాకర్, బూడిద కిరణ్, కొండగడప నవీన్, చిప్పలపల్లి అంజయ్య, సింగపంగా నర్సింహ, నోముల రమేష్ పాల్గొన్నారు.

భువనగిరి: ఎస్సీల వర్గీకరణకు చేసిన ఉద్యమంలో అమరులైన అమరవీరులకు ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు.స్థానిక బాబు జగ్జీవన్‌రావు చౌరస్తా వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్రస్వామి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలర్పించారని తెలిపారు ఆ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుబ్బ రామకృష్ణ మంద శంకర్ ఇటుకల దేవేందర్, ఎర్రగుంట ప్రభాకర్, బండారు రవివర్దన్, పందుల భిక్షపతి, గజ్జల్లి పవన్, కోళ్ల జహంగీర్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు తాటికాయల నరేందర్, మండల నాయకులు సంఫీ మైసయ్య మాట్లాడుతూ మాదిగ అమరుల త్యాగాలను జాతి ఎన్నడూ మర్చిపపోదన్నారు. వర్గీకరణ చట్టాన్ని సాధించి వారికి ఘన నివాళులు అర్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జి మధు, కే రమేశ్ ,నగేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..



ఆలేరులో..



చౌటుప్పల్‌లో..

వీధికుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

మండలపరిధిలోని దాతర్‌పల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గుంటి మల్లయ్యకు చెందిన 20 గొర్రె పిల్లల్ని వీధి కుక్కలు దాడి చేసి చంపాయి. దీంతో గొర్రెల కాపరికి సుమా రుగా రూ.లక్ష పైగా నష్టం వాటిల్లింది. గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని జీఎంపీఎస్ రాష్ట్ర దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని రాయగిరి మూడో వార్డు గణేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎస్ఎస్సీ ఫౌండేషన్‌చైర్మెన్ ఎస్ఎస్ సాయి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయాన్ని శనివారం అందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నిరుపేద కుటుం బాలకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతుని భార్య కుసుమ, కొడుకు శబరి, వార్డు నాయ కులు దాసరి పాండు పాల్గొన్నారు.



4

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

ఎంజీయూ ఇంజనీరింగ్ విద్యార్థికి యునైటెడ్ హైదరాబాద్ సాహస స్కాలర్‌షిప్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల సీఎస్సీ రెండవ సంవత్సరం విద్యార్థి అనిల్ చౌహాన్, యునైటెడ్ హైదరాబాద్ స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యారు. దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా వాసి అయిన ఆకాష్ ఎంజి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్నారు. స్కాలర్‌షిప్ ద్వారా పరిశోధనకు అవసరమైన కంప్యూటర్‌ను కొనుగోలు చేసి ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ అనిల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుండి ఎరగాని గురవయ్యను సస్పెండ్

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరగాని గురవయ్యను శనివారం పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి తెలిపారు. గరిడేపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఎరగాని గురవయ్య పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయిస్తూ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయంలో మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌మండల కమిటీ ఆధ్వర్యంలో గురవయ్యను సస్పెండ్ చేశామని వివరించారు.

పలువురి కుటుంబ సభ్యులకు సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కు చెందిన మెారోజు మానస అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అదేవిధంగా మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన మచ్చరాములు, గొల్ల గూడెం గ్రామానికి చెందిన ముక్కాముల భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాలను సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కట్ట లింగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు అందజేసిన రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు బచుపల్లి రామలింగారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గొడ్డేటి సైదులు, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, నాయకులు కట్ట ధనరాజ్, బచుపల్లి మునీందర్ రావు, గాదరి లక్ష్మయ్య, పెదమాల గాదరి రామచంద్రు, గుండాల సోమయ్య, కందికంటి మారయ్య, మర్రి ఎల్లయ్య, పూల శ్రీకాంత్, తుమ్మల నాగేష్ తదితరులు ఉన్నారు.

ఎంజీయూ డిగ్రీ ఫీజు చివరి గడువు తేదీ 22

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూ 2, 4,6 సెమిస్టర్ రెగ్యులర్ బ్యాక్‌లాగ్, 1,3,5 సెమిస్టర్‌ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజు ఈ నెల 20 లోగా చెల్లించాలని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఉపేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 రూపాయల అపరాధ రుసుముతో ఈ నెల 22 లోగా చెల్లించాలని తెలిపారు.

పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వేములపల్లి



రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల చట్టం ప్రకటించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం మోసపూరిత ఆలోచనలతో రద్దు చేసిన 3 నల్ల చట్టాలను మరో రూపంలో అమలు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం శ్రామిక ప్రజలకు, రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రవేటీకరణ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యా ల సమయంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు బడ్జెట్‌లో నిధులు, ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్,జిల్లా నాయకులు మల్లు గౌతమ రెడ్డి, రైతు సంఘం నాయకులు పాల్వాయి రాంరెడ్డి, పాదురి శశిధర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-మునగాల



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ వలిగొండ ఆంజ నేయులు సూచించారు.శనివారం రాత్రి మునగాల బాలుర ఎస్సీ హాస్టల్‌ను ఎంపీడీఓ రమేష్ దీన్ దయాల్‌తో కలిసి తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూను తప్పకుండా అమలు చేయాలన్నారు.హాస్టల్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రతినిత్యం భోజనం ఎలా వుంటుందని విద్యార్థులను అడిగారు.హస్టల్ పరిసరాలను గదులను శుభ్రంగా వుంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.తాజా కూరగాయలను వినియోగించా లన్నారు. బియ్యం,వంటనూనెలు,పప్పులను పరిశీలించారు.స్వచ్ఛమైన మంచినీరు అందించాలన్నారు.స్నానపు గదులు,మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వార్డెన్‌కు సూచించారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హస్టల్ వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

పీవీఆర్ శ్రీ చేతన హై స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణ కేంద్రంలోని పీవీఆర్ శ్రీ చేతన హై స్కూల్ లో శనివారం స్వపరిపాలనా దినోత్సవం జరుపుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పుచ్చకాయల వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి బాధ్యతతో కూడిన పదవులు నిర్వహించడం ఎంత క్లిష్టమైనదో విద్యార్థులు తెలుసుకున్నారు అని భవిష్యత్తులో నిజజీవితంలో కూడా ఇలాంటి గొప్ప ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు ప్రధానోపాధ్యాయులుగా కట్టంగూరు శృతి వ్యవహరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కని నాటారు. అధికారులు, అనధికారులు అందరు కలిసి ర్యాలీగా బయలుదేరి నల్గొండ చౌరస్తా వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో స్కూల్ డైరెక్టర్ పుచ్చ కాయల సునీత వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు జాస్మిన్,దోమల. నాగలక్ష్మినంద్యాల లక్ష్మివై. మంజుల, నూనే నర్సింహా,మర్రి. మంజుల, శోభ,నీలిమ, నవ్య, నోముల. శ్రీను, ఉమరాజు, తదితరులు పాలొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని పలివెల గ్రామంలోనిప్రాథమిక పాఠశాల లో స్వపరిపాలనా దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా పీఈటీలుగా, ఎంఈఓ, డీఈవోలుగా మారిన విద్యార్థులు ఈరోజు మాకు అంకితమంటూ తమ రోజువారీ పాఠశాల కార్యక్రమాలను తమదైన శైలిలో నిర్వహించారు. విద్యార్థులు చేసిన ఈ సందడి విద్యార్థుల తల్లిదండ్రులు, చూపరులను ఆకట్టుకుంది. పాఠశాల విధి నిర్వహణలో తాము సైతం పాల్గొనడం తమకు అమిత సంతోషాన్ని అందించిందని విద్యార్థులు సంబరపడ్డారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానము, సాంకేతికతల ఆవశ్యకతను గురించి డి.ఆర్.డి.ఓ రిటైర్డ్ సైంటిస్ట్ పొత్తూరు రాఘవేంద్రరావు విద్యార్థులకు వివరించారు. క్షిపణులు, రాకెట్లు, వాటి పనితీరు, సాంకేతికత గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మమ్మ, పలివెల స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు తాడి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదె సత్యనారాయణ, ఉపాధ్యాయులు మహమ్మద్ సాదక్ సోమయ్య పాల్గొన్నారు.



శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చండూరు

మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు (జాతర) ఈ నెల10వ తేదీ నుంచి, మార్చి 20వ తేదీ వరకు జరగనున్నాయి. జాతర వ్యాపారములకు హక్కు నిమిత్తము బహిరంగ వేలం ప్రకటనను దేవస్థానం ఈవో అంబటి నాగిరెడ్డి శనివారం ప్రకటించారు. వేలంలో పాల్గొనే వారు కొబ్బరికాయలకు రూ. 10వేలు, లడ్డు, పులిహోర రూ. 5వేలు, కొబ్బరి చిప్పలు సేకరణకు రూ. 5వేలు డిపాజిట్ చేసి ఇటు వేలంలో పాల్గొనాలని సూచించారు. వేలం షరతులు: పైవేలముల హెచ్చుపాటదారులు పాట ముగిసిన వెంటనే 'డిపాజిట్ లో' కలుపుకొని పాటలో సగభాగం డబ్బులు వెంటనే చెల్లించి తగు రసీదు తీసుకోవాలన్నారు. మిగతా సగం డబ్బులు వేలంపాట జరిగిన 3రోజులలో చెల్లించాలన్నారు. వేలం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల వారి సమక్షంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారిచే నిర్వహించినట్లు పేర్కొన్నారు.

గుట్ట బ్రహ్మోత్సవ సంబరం ప్రారంభం

- స్వస్తి వచనంతో ఉత్సవాలకు శ్రీకారం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సంబరం శనివారం మొదలైంది.11 రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో మొదటిరోజు స్వస్తి వచనంతో ప్రారంభమైంది.ఆలయంలో నిత్య ఆరాధనల అనంతరం విశ్వక్సేనారాధన చేపట్టారు.స్వస్తి అనగా శుభమని ఉత్సవం ఆద్యాంతం భక్తకోటికి భగవాన్ అనుగ్రహం కలిగి విశ్వమంతా సుఖశాంతులతో సస్య సంపదతో ఆయురారోగ్యాలతో ఏ విధములైన బాధ లేకుండా ఉండాలని స్వామివారిని ప్రార్థించడమే స్వస్తి వచనం ప్రత్యేకత అని అర్చకులు తెలిపారు.ఉత్సవాలలో భాగంగా సాయంత్రం ఆలయంలో మత్స్య గ్రహణం అంకురార్పణ చేపట్టారు.ఉత్సవాల్లో పంచ రాత్రి ఆగమశాస్త్ర ప్రకారం మంత్ర పూర్వకంగా భూమాతను పూజించి పుట్టమన్ను స్వీకరించి త్యాగశాలకు చేర్చి అనంతరం మంత్రజలంతో పుట్టమన్నును నవధాన్యాలను సంప్రోక్షణ గావించి పాలికలలో నింపి ఉత్సవం మొత్తము ప్రతిరోజు ఆరాధన చేయడమే మత్స్యగ్రహణము అంకురార్పణ ప్రత్యేకతగా అర్చకులు వివరించారు. ఈ ఉత్సవాల్లో అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి దంపతులు, ఈఓ ఏ.భాస్కర్‌రావు, ఆలయ ప్రధానఅర్చకులు, అర్చకబృందం పాల్గొన్నారు.

గరికపాటితో నృసింహ వైభవం

బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే సాసంస్కృతిక కార్యక్రమాల్లో పద్మశ్రీ గరికపాటి నరసింహారావుతో నరసింహ వైభవం అనే ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ ప్రవచనం చేపట్టారు.



ఉచిత వైద్య శిబిరం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఘట్కేసర్ చెందిన నీలిమ హాస్పిటల్ వారితో కొండపైన ప్రధాన కార్యాలయం ముందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.బ్రహ్మోత్సవాలు ముగింపు వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్యం అందించనున్నారు.

ఎస్‌ఎల్బీసీ టన్నెల్ ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ప్రజాసంఘాల సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ప్రమాదం జరిగి వారం రోజులు గడుస్తున్న టన్నెల్లో కార్మికులు, ఇంజనీరింగ్ అధికారుల ఆచూకీ లభ్యం కాకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వాల కారణంగానే ప్రమాదానికి కారణమని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు మంత్రులు ఎస్ ఎల్ బి సి టన్నలు వద్దనే ఉండి ముమ్మరంగా రక్షించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రెండు లక్షల ఏకకాల రుణమాఫీని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కింటల్ కు 25 వేలు మద్దతు ధరను అందిస్తూ బోనస్ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జర్రిపోతుల ధనంజయ గౌడ్, చిట్టి మాల్ల లింగయ్య, నరసింహ బల్లెం స్వామి, ఇరటి వెంకన్న బోమ్మరగోని యాదయ్య, నారపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ దుమ్ము.. రోడ్డు పనులు ఆలస్యంతో అవస్థలు

- మట్టి పోశారు... నీళ్లు పోయడం మరిచారు

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రయాణం చేయాలంటే కాసేపు ఊపిరి బిగ పట్టక తప్పదు అన్నట్లుగా ఉంది.మండలంలోని చీకడు మామిడి, మర్యాల రోడ్డు పనులు మొక్కుబడిగా కొన సాగుతుంది.మర్యాల గ్రామంలో అర్‌అండ్‌బీ అధికారులు నెల కిందట రోడ్డును తవ్వి మట్టి పోసి రోడ్డుపై నీళ్ల పోయక పోవడంతో మట్టి దుమ్ము కాస్త ఇంట్లోకి రావడంతో ఊపిరి బిగ పట్టుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై వాహనాలు వెళ్తప్పుడు దుమ్ములేసి ఊపిరి ఆడకుండా చేస్తుందని,ముఖ్యంగా పెద్ద వాహనాలు వేళ్లె సమయంలో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఊపిరి తీసు కోవడంతో ఇబ్బందితో పాటు ఎదురుగా ఏముందో కనిపించడం లేదని వాపో తున్నారు. సంబంధిత అధికారులు పనులు త్వరగా పూర్తిచేసి తీసినటువంటి రోడ్డుకు కనీసం ట్యాంకర్లతో నీళ్ల ఉదయం సాయంత్రం నీళ్ల కొట్టి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం చట్ట సాధనకుదశల వారీగా ఉద్యమం

- ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



గ్రామపంచాయతీ,మున్సిపాలిటీ,మండల పరిషత్, జిల్లా పరిషత్లలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, డిమాండ్ చేశారు. శనివారం పోచపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 1నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న లక్ష సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారన్నారు.రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషతులు, 32 జిల్లా పరిషత్‌లు ఉన్నాయన్నారు.ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున పంచాయతీరాజ్ చట్టానికి, మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి,ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018,తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లలో సవరణలు చేసి, ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి,మండల ప్రజా పరిషత్‌లలో 1080 మందికి, జిల్లా పరిషత్‌లో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం పిలాయిపల్లి గ్రామ అధ్యక్షులు కాసుల మల్లేశం, కోళ్ల సురేష్,కట్ట నరేందర్, కే.అంజయ్య, కే జంగయ్య, ఆముదాల సుజాత, అబ్బసాని పద్మ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-చండూరు

అక్రమంగా ఆటోలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుబడిన సంఘటన శనివారం మండలంలోని కొండాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నారాయణపురం మండలం లోని వాచ్యతండాకు చెందిన వంకూడోత్తు శ్రీధర్ అను వ్యక్తి కొండాపురం గ్రామంలో ఏడు క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసి తన వాహనంలో తీసుకెళ్తున్న క్రమంలో స్థానిక పోలీసులు పట్టుబడి చేసి కేసు నమోదు చేశారు. చట్టరీత్యా పిడిఎస్ బియ్యాన్ని అమ్మిన కొనిన నేరమని అన్నారు. అలా ఎవరైనా పాల్పడినట్లైతే కఠిగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BHONGIR
O.S.NO: 16 OF 2025

BETWEEN :

Rasala veeraiah S/o late Mallaiah age:58 years, Occ: Agriculture R/o Thukkpuram Village, Bhongir mandal, Yadadri Bhongir Dist.
...Plaintiff.

AND

1. The Tahasildar Bhongir, yadadri Bhongir Dist.
2. To Whom soever it may concern
...Defendants

NOTICE

Please take notice that above Plaintiff has filed suit for declaration to declare him as legal hear and sucessor of sri one late Rasala Istari, unmarried and died on 29-05-2021 who acquired W/o father late Rasala Mallaiah was absolute owner hedied after legal heirs Plaintiff and late Rasala Istari the said lands bearing sy no 49AA/1 (2-20) 50 E (2-10) 54 vu (1-39 1/2) 55 vu (1-16) 56/E (0-13) 51/E (0-06) 58/E (0-02) 60/E (2-231/2) Total AC 11-10 Gts Situated at Thukkapuram village, bhongir mandal, yadadri bhongir dist. The said late Rasala Mallaiah died by leaving the Plaintiff and late Rasala Istari the above said lands have been mutated in the names of Plaintiff and late Rasala Istari in eqvally to an extent 5-25 GM each there names have been amended in the year 2004 - 2005 and the said case is postedon 5-3-2025 for the abjections from all concerned who are having any abjections. therefore it is inform to the general public that it anybody having any abjections may be appear before this hon'ble court on 5-3-2025 at 10:30 am either in person are throrgh on advocate duly instruucted by with you all relavant document failing which the matter will be decided on meritf in ex-parte

(BY ORDER OF THE HON'BLE COURT)

SD/-
MATTA VENKATESHVARLU
A. MALLESHAM
ADVOCATES
BHONGIR

NOTICE
IN THE COURT OF THE FIRST ADDL, JUNIOR CIVIL JUDGE AT NALGONDA (MOBILE COURT)
O.S.NO..NO. 30 OF 2025

BETWEEN :

1) Mohammad. Azeem Ahamed Sharif.
2) Mohammad Azmath Ahmed Sharif
Plaintiffs.

AND

Ahamed Mustafa Qureshi & Another.
...Defendants

TO

1) Ahmed Mustafa Qureshi S/o Sageer Hyder Qureshi, Occu; Private Service R/o H.No.3-6-66, Line Wadi near Old J.B.S. School, Feelkahana, Nalgonda Town.
2) To whom so ever it may concerned.

The above named Plaintiffs filed above suit seeking the relief of declaration of legal status to declare the plaintiffs as the legal heirs of the deceased father Sri Mohammad Aziz Ahamed Sharif S/o Mohammad Mahamood Sharif who died n 23/02/2024 and for issuance of perpetual injunction restraining the defendant No.1 from claiming as one of the legal heir of the deceased and causing interference in day to day affairs of the plaintiffs and the said matter stands posted on 20/03/2025 for your appearance.

Hence you are hereby directed to appear before the Hon'ble Court on 20/03/2025 at 10.30 A.M. either in person or through pleader along with all required documents, if any objections for any body in the above matter, otherwise the matter will be decided accordingly.

(By order of the Court)

G.JAWAHARLAL.
Advocate, Nalgonda
Cell.No.9440608152
PLACE. NALAGONDA
Dt. 01/03/2025



నీటి సమస్యను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం గుట్టల ప్రాంతమైన హనుమాన్‌వాడ శివారులో 200 మంది నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని బోరుతోపాటు పైపులైన్ వేసి మినీ ట్యాంకులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అమ్మకుంట పోయే రహ దారిలో బోర్వేసి అక్కడనుండి పైప్ లైన్ ద్వారా ఫస్ట్ పాయింట్ ఆవుల లక్ష్మణ్ ఇంటి వద్ద నుండి పైప్‌లైన్ వేస్తూ బోయిన కలమ్మ ఇంటి వద్ద, తోటకూరి సత్తమ్మ ఇంటి వద్ద మినీట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు ఎండి మజార్, దాకురి ప్రకాష్, ఎండి జానీ పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ..

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు అనుభవాలను ఒకరోజు ఉపాధ్యాయ స్వపరిపాలన దినోత్సవంలో అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. ఒకరోజు పాటు అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు వారు పాటాలను బోధించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైన వృత్తిగా తాము బాధించినట్లు విద్యార్థులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, కంచిసైదయ్యసుదర్శన్, హర్షియా, శ్రీవల్లి,సంధ్య, గిరిబాబు, వెంకన్న తదితరులు ఉన్నారు.

IN THE COURT OF III ADDITIONAL DISTRICT JUDGE (FAMILY COURT) AT: NALGONDA.
GWOP NO. 7 OF 2025

Between:

Tirumani Vani
..Petitioner

AND

Whomsoever it may consern.
To
Whomsoever it may consern.

Take notice that the above name petitioner has filed the above O.P. to declare/ appoint her as guardian of the person and property of minor ward namely Tirumani Akshay @ Akshay Kumar and also accord permission to sell away the below mentioned petition schedule properties:

PETITION "A" SCHEDULE PROPERTY

Agriculture dry land admeasuring total extent of Ac 01-00 gts in Sy. No. 120/1, 119/1, 119/1, 116/1, 115/1, 114/1, 113/4 and 111/AA situated at Gundrepally village and Gramapanchayat, Chandur Mandal, Nalgonda District and bounded as follows:
North : Agriculture land of T. Venkanna S/o Yellappa, P. Sathaiah
South: Agriculture land of Tirumani Anjaiah S/o Pedda Isthari
East: Agriculture land of Tirumali Venkanna S/o Yellappa
West : Bavi

PETITION "B" SCHEDULE PROPERTY

Agriculture dry land admeasuring total extent of Ac 02-3350 gts in Sy. No. 120/9, 114/9, 115, 118/113, 117/7/1, 111/2, 116, 119/9, 209/3, 18/11, 119/10 situated at Gundrepally village, Chandur Mandal, Nalgonda District and bounded as follows:

S.No.	Sy. No.	Extent	Boundaries
1.	120/9	0.0100	North : Agriculture land of Thirumani
2.	114/9	0.0800	Buchiramulu
3.	115/1	0.0600	South: Agriculture land of Tirumani Anjaiah
4.	118/1	0.0200	S/o Pedda Isthari
5.	117/7/1	0.0700	East: Agriculture land of Tirumani Bixamaiah
6.	111/2	0.0800	S/o Pedda Isthari
7.	116/1	0.0200	West : Donor
8.	119/9	0.0100	
9.	209/3	1.3350	North: Agriculture land of Pitta Madhusudhan Reddy South : Donka East : Agriculture land of Tirumani Venkanna S/o Mallaiah West : Agriculture land of Tirumani Venkanna S/o Jangaiah
10.	118/11	0.0200	North: Agriculture land of Tirumani Buchiramulu
11.	119/10	0.0300	South : Agriculture land of Tirumani Anjaiha S/o Pedda isthari West : Donor

PETITION "C" SCHEDULE PROPERTY

Agriculture land admesuring total extent Ac 00-2000 gts in Sy. No.209/1 situated at Gundrepally village, Chandur Mandal, Nalgonda District and bounded as Follows:
North : Agriculture land of Tirumani Venkanna
South : Agriculture land of Mittampally Narayana
East : Agriculture land of Tirumani Venkanna
West : Agriculture land of Tirumani Krishnaiah

The case is posted on 13-03-2025.

Therefore, any body has got any objection or interest may approach the Hon'ble court on the said date at 10:30 A.M., with authenticated documents, the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//

D. Narsaji.
Advocate, Nalgonda.
Mobile No. 9440854132

మాస్టర్ మైండ్ పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, వివిధ స్థాయిలలో పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బాణాల రామ్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కనుకుంట్ల సునీత, ఏవో కృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఆర్డీఓ

నవతెలంగాణ-బొమ్మలరామారం



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి, డీఈవో సత్యనారాయణ అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలను శనివారం వారు తనిఖీ చేశారు.మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.మధ్యాహ్నం భోజనంలో రుచి, శుభ్రతతో పాటు నాణ్యతాప్రమాణాలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో స్టాఫ్‌మీటింగ్ నిర్వహించి విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచే విధంగా కృషి చేయాలన్నారు.మార్చి 21 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



ప్రతి ఫించన్‌దారుడి వద్ద రూ.16 కోత
ప్రతి గ్రామంలోనూ ఇదే తంతు
సూర్యాపేట జిల్లాలో 1,46,626 మంది ఫించన్‌దారులు
చిల్లరతో సహా తీసుకోవాలని
ప్రతినెలా డీఆర్‌డీఏ అధికారుల ప్రకటన

చిల్లరే కదా అని.. నొక్కేస్తున్నారు..

'అపరిచితుడు' సినిమాలో ట్రైన్‌లో నాసిరకం భోజనం పెట్టి ప్రయాణికుల వద్దనుండి డబ్బు కొల్లగొట్టే చౌక్కలింగానికి అపరిచితుడికి మధ్య జరిగిన ట్రైన్ సన్నివేశం ఒకసారి గుర్తుచేసుకుందాం..
అపరిచితుడు: 'ఐదు పైసలు కాజేస్తే తప్పా?'
చౌక్కలింగం: 'పెద్ద తప్పుకాదండి'
అపరిచితుడు: 'ఐదు కోట్ల సార్లు ఐదు పైసలు కాజేస్తే?'
చౌక్కలింగం: 'తప్పే అనుకోవాలండీ'
అపరిచితుడు: 'ఐదు కోట్ల మంది వద్ద ఐదు కోట్ల సార్లు ఐదైదు పైసలు కాజేస్తే?'
చౌక్కలింగం 'పెద్ద తప్పేనండీ' అని అంటాడు.

సరిగ్గా ఈ సినిమాలో ట్రైన్‌లోని ప్యాసింజర్ల మాదిరిగానే మన రాష్ట్రంలోని పెన్షన్ దారులు కూడా ఈ చిల్లర సమస్యను ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే పెన్షన్ చెల్లించే పోస్టల్ ఉద్యోగుల్లో చాలా మంది చౌక్కలింగం వంటి వారు ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌లో పైన ఉన్న చిల్లర 16రూపాయలను ఏం చక్కా నొక్కేస్తున్నారు. ఎవరికి వారు 16 రూపాయలే కదా అని అనుకుంటే వారు కాజేసే చిల్లర ప్రతి నెలా లక్షల్లో ఉంటుంది. సూర్యాపేటజిల్లాలో ఉన్న 1,46,626 మంది పెన్షన్ దారులపై వచ్చే చిల్లర 23లక్షల 46వేల రూపాయలకు పైగా ఉంటుంది. ఒక సంవత్సరంలో 2 కోట్ల 81లక్షలకు పైగా అవుతుంది. ఉద్యోగుల చిలక్కొట్టుడు చూసే ప్రతినెలా డీఆర్‌డీఏ అధికారులు చిల్లరతోసహా తీసుకోవాలని ఫించన్ దారులకు సూచిస్తున్నారు.

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రభుత్వం ప్రతి నెల వృద్ధులకు, వితంతువులకు 2,016 రూపాయలు, వికలాంగులకు 3,016 రూపాయల ఫించన్ పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పోస్టల్ ఉద్యోగులు ఫించన్ లబ్దిదారులకు పూర్తి పైకం చెల్లించకుండా పైన ఉన్న చిల్లర 16 రూపాయలను తన జేబులో వేసుకుంటున్నారని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా లబ్దిదారుడు చిల్లర ఎందుకు ఇవ్వడం లేదని పోస్టు మ్యాన్‌ని నిలదీస్తే చిల్లర డబ్బులు లేవని.. నీ దగ్గర చిల్లర డబ్బులు ఉంటే తీసుకుని రా.. లేకపోతే నేను ఇచ్చిన డబ్బులే తీసుకొని పోవాలంటున్నారాన్ని ఫించన్ లబ్దిదారులు వాపోతున్నారు. అంతేకాకుండా గట్టిగా నిలదీస్తే ఫించన్ వచ్చిన మరో నెలకు ప్రశ్నించిన వ్యక్తికి ఫించన్ లేటుగా ఇవ్వడం డబ్బులు అయిపోయాయి మళ్ళీ పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి తీసుకొని రావాలి రేపు రా అని చెప్పడం, లేకుంటే ఆ గ్రామంలోని పెద్ద నాయకుడికి చెప్పి వారిని తిట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

జిల్లా వ్యాప్తంగా 1,46,626 మంది ఫించన్‌దారులు...

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 1,46,626 మంది ఫించన్ లబ్దిదారులు ఉన్నారు. వీరిలో వితంతువులు 56,969, వృద్ధులు 54,269, దివ్యాంగులు 18,770 ఒంటరి మహిళలు 6,6835, గీత కార్మికులు 6,667, నేత కార్మికులు 889, ఫైలేరియా బాధితులు 2,128, డయాలసిస్ బాధితులు 99 మంది ఉన్నారు. ఒక్కొక్క గ్రామంలో సుమారు 400 మందికి పైగా ఫించన్ దారులు ఉన్నారు. ఈ లెక్కన ఒక గ్రామంలోని పెన్షన్ దారుల ఒక్కొక్కరి నుండి 16 రూపాయలు కట్ చేసుకుంటే ఒక్క గ్రామంలోనే ఒక్క నెలలో సుమారు 6000 రూపాయలకుపైగా మిగుల్చుకునే అవకాశం కనిపిస్తుంది. అలా మండల వ్యాప్తంగా చూసుకున్నట్లయితే కోదాడ నియోజకవర్గంలో 119 గ్రామాలు ఉన్నాయి. ఒక్కొక్క గ్రామానికి సుమారు 6వేల చొప్పున చూసినా నెలకు 7లక్షలకు పైగా మిగులుతున్నాయి. ఇలా నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాలలో ప్రతినెలా ఏ మేరకు డబ్బులు మిగులుతున్నయో అర్థం చేసుకోవచ్చు. ఫించన్ పంపిణీ చేసే ఉద్యోగులపై అధికారులు కూడా చూసి చూడంగా వ్యవహరించడం, పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు ఇస్తారో..!

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో ఎప్పుడు పెన్షన్ ఇస్తారో తెలియని పరిస్థితి. ఫలానా రోజు నుండి పెన్షన్ ఇస్తామని కనీసం ముందస్తు సమాచారం కూడా ఉండటం లేదు. మధ్యాహ్నం సమయంలో వచ్చి కొంతమందికి ఇవ్వడం ఇది తెలిసి మరుసటి రోజు వస్తే తాను రాక పోవడం, మరో రెండు రోజుల తర్వాత రావడంతో ఫించన్ దారులు గందరగోళ పడుతున్నారు. పోస్టాఫీసుల ముందు పడిగాపులు పడుతున్నారు. పోస్టల్ ఉద్యోగి పోస్టాఫీసులోనో లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలోనో పంపిణీ చేయకుండా గ్రామంలోని ఓ పెద్ద మనిషి ఇంట్లోనో, లేదా వారి బంధువుల ఇంట్లోనో కూర్చొని పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ విషయం తెలియని వృద్ధులు పోస్టాఫీసు వద్ద, గ్రామపంచాయతీ వద్ద వేచి చూసి తిరిగి వెళ్ళిపోతున్నారు. ఇలా అనేక సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో పెన్షన్ పంపిణీ చేసే ఉద్యోగులు తాము ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో ఫించన్ పంపిణీ చేసేటప్పుడు తప్పనిసరిగా మిగిలిన 16 రూపాయల చిల్లర కూడా లబ్దిదారులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిల్లర లేవనే సాకుతో ఇవ్వడంలేదు

గిద్దే రాజేష్ వికలాంగుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు గ్రామాలలో పోస్టు వారు చిల్లర లేవనే సాకుతో ఫించన్‌దారులకు 16 రూపాయలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు 16 ఇవ్వాలని నిలదీసిన పింఛన్దారులకు ఆలస్యంగా పింఛన్ ఇస్తున్నారు కొంతమంది దళారులను అడ్డం పెట్టుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారు వీరిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు మా శాఖ మంత్రివర్యులకు అతి త్వరలో ఏమో రెండు ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి వ్యక్తి ఇంటి దగ్గరకు వెళ్లి చిల్లరతో సహా ఫించన్ చెల్లించాలని కోరుతున్నాం.

కొన్ని గ్రామాల్లో పోస్టుమాస్టర్లు రూ.16 ఇవ్వడంలేదు

సోమపొంగు శ్రీకాంత్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు.



సూర్యాపేట జిల్లాలో కొన్ని గ్రామాలలో పింఛన్‌దారులకు చిల్లర లేవని సాకుతో పోస్టుమాస్టర్లు 16 రూపాయలు లబ్దిదారులకు వాస్తవానికి ఇవ్వడం లేదు, దీనిపై పలుమార్లు అధికారులకు విన్నవించాం ఇకనైనా పింఛన్దారులకు చిల్లర ప్రతినెల ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుంది.

పంటలను ఎండబెట్టి రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్

- వెంటనే పంటలకు నీరు విడుదల చేసి రైతులను అదుకొండి
- ఎండిపోయిన పంటలను చూసి కంటతడి పెట్టిన మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పంటలను ఎండబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు తీస్తుందని ఇచ్చేందుకు నీళ్లున్నా ఇసుక వ్యాపారానికి పంటలు ఎండబెడుతున్నారని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీరు అందక సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్ పహాడ్ మండలం గాజుల మల్కాపురం, చిన్న గారకుంట తండాలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన ఆయన కంట కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం ఆయన భావోద్వేగంతో మీడియాతో మాట్లాడారు. కృష్ణా, గోదావరి ఆయకట్టులో పొలాలు ఎండిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పాపమే అని విమర్శించారు.ప్రభుత్వాన్ని నమ్మి పంటలు వేసి నష్టపోయామని రైతులు కన్నీళ్ళు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గోదావరిలో 10 వేల క్యూసెక్కుల నీటి లభ్యత ఉన్నా ఇసుక వ్యాపారం కోసం రైతులను ఎండబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఒక్క కన్నెపల్లి పంప్ హౌస్ బటన్ ఆన్ చేస్తే పంటలన్నీ పండుతాయని సూచించారు.కాళేశ్వరం ను మా చేతికి ఇస్తే కేవలం మూడు రోజుల్లో చివరి ఎకరం వరకు నీళ్ళు పారిస్తామని ఆయన సవాల్ విసిరారు.ఎక్కడ కేసీఆర్ కి పేరొస్తుందోనని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు తీస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఎకరానికి నిరందించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇసుక వ్యాపార దాహానికి రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కళ్ళు తెరిచి ఉన్న పంటలనైనా కాపాడాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండి గత్యంతరం లేక గొర్ల, పశువులకు మేతకు అమ్ముకుంటున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్యాంధ్రలో జరిగినట్లు ఇప్పుడు మళ్ళీ రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.పేరుకే



నీళ్ళు ఇస్తున్నామని చెబుతున్నా ఎక్కడా పొలాలకు అందడంలేదన్నారు.నీళ్ళు ఇవ్వాల్సిన మంత్రి ఉత్తమ్ మేత కోసం గొర్లను పంపుతున్నాడని రైతులంటున్నారని తెలిపారు. ప్రభుత్వానికి చేతులెత్తి మొక్కుతున్నా రైతులకు సాగు నీరివ్వండి.. రైతులను చంపకండని ఆయన ప్రాధేయ పడ్డారు. చేతులు జోడించి నమస్కారం పెట్టి అడుగుతున్నా ప్రభుత్వం స్పందించి వెంటనే పంటలను ఆదుకునేందుకు నీటిని విడుదల చేయాలని కోరారు.అన్నదాతల విషయంలో రాజకీయం చేయకండని చేతికొచ్చిన కూడు లాగకండని విజ్ఞప్తి చేశారు.రైతులు కన్నీరు పెడుతున్నా పాలకుల గుండెలు కరగడం లేదా అని ఆయన ప్రశ్నించారు.లక్షలు పెట్టుబడులు పెట్టిన రైతులు సర్వస్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇకనైనా మేల్కొని ఎస్ ఆర్ ఎస్పీ కెనాల్ ద్వారా అన్నదాతలకు సాగు నీరివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతిభా పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 2 నిర్వహించే నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రం పట్టణంలో స్థానిక బక్కల వాడి హైస్కూల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ధర్నాలు ఆందోళనలు బంద్ లు కాకుండా పదో తరగతి విద్యార్థులకు మొదటిసారి రాసే కామన్ ఎగ్జామ్ కు విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంతో పరీక్షలను రాసి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పదో తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసెందుకు ఈ పరీక్షను ఉపయోగపడుతుందని అన్నారు. మరిన్ని వివరాల కోసం 7730005726, 9182865288 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్నాటి శీను నెహ్రూ కే శ్రీనివాస్ సైదా నాయక్ నజీర్ నాయకులు అఖిల్ బన్నీ వెంకటేష్ న్యూ మాన్ విద్యార్థులు :నందిని పూజ హిమ బిందు శ్రీవాణి గణేష్ వర్షిత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసమే విజయానికి నాంది

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కమ్యూనికేషన్ స్కిల్స్ అలవర్చుకొని విశ్వాసంతో ముందుకు వెళితే జీవితంలో విజయం సాధించవచ్చని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. శనివారం తాటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో స్వపరిపాలన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా పిట్టల అక్షయ, ఎమ్మెల్యేగా చనగాని సంజయ్, జిల్లా కలెక్టర్‌గా పొల్లెగోని జాయ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా మన్నెం స్వాతి, జిల్లా విద్యాశాఖ అధికారిగా పుట్టం సౌజన్య తదితరులు తమ పాత్రలతో చక్కగా అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, లొట్టపల్లి కోటయ్య, నర్రా వెంకటరెడ్డి, నూకల జానయ్య పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించిన అధికారులు

నవతెలంగాణ-చౌటుప్పల్

గత నెల 28న చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 16,20 వార్డుల్లో కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీచేసి వార్డుల్లోని సమస్యలను ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. దీంతో కలెక్టర్ వార్డుల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది వార్డుల్లోని పెండింగ్ సమస్యలు పరిష్కరించి, కలెక్టర్ హనుమంత రావుకు ఆ ఫొటోలను పంపించారు. 16వ వార్డులోని 10 ఇండ్లకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు పూర్తిచేశారు. మున్సిపల్ పరిధిలో ఉన్న సిబ్బంది అందరితో 16,20 వార్డుల్లో శానిటేషన్, డ్రయినేజీ సమస్యలను పూర్తిచేయించారు. 20వ వార్డులోని వెంకటేశ్ ఇంటి ముందు వీధి దీపాలు వేయించారు. ఓపెన్ స్పేస్ ప్లాట్లల్లో చెత్త, రాళ్లు విపరీతంగా ఉన్నాయని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డోజర్‌తో క్లీన్ చేయించి సమస్యను పరిష్కరించారు. ఎవరైనా ఖాళీ ప్రదేశాల్లో చెత్త పదార్థాలు వేసినట్టయితే రూ.500 జరిమానా విధిస్తామని ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటుచేసి ఉన్న ఫొటోలను కలెక్టర్‌కు పంపించారు.



వికలాంగులకు యూడీఐడీ నెంబర్‌ను కేటాయించాలి

- సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



మార్చి 01 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి పలికి, నూతనంగా యూడిఐడి కార్డుల జారీ చేయాలని సేర్ప్ సీఈవో దివ్య దేవరాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోరారు. శనివారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడీ జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ వికలాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడీ జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూడిఐడి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీ-సేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆస్పత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడీఐడీ కార్డు కేటాయించాలన్నారు.ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్‌లను తయారు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా శిశు, అధికారి నర్సింహారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు కృషి చేస్తున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు తోట మల్లయ్య, ఆలేరు సభ్యత్వ నమోదు ఇంచార్జ్ కందుల శ్రీనివాస్ అన్నారు.ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యత్వం నమోదు రహదారి బంగ్లాలో,మండల అధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా,ప్రధాన కార్యదర్శి ముల్లెక్కల రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలలో పాటు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయించాలన్నారు.జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని, ముమ్మందు కూడా జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సురుపంగా శ్రీనివాస్,షేక్ ఉస్మాన్, కోరుటూరి ఉపేందర్,ఎర్ర జాన్సన్ ,ఖైరివిశ్వనాథం,మంచన మల్లేశం,మల్లిగారి శ్రీనివాస్,యెర్రోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు రూ.2500 వేతనం పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రైస్ మిల్లు అసోసియేషన్ మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల వేతనంపై చర్చించడానికి శనివారం రైస్ మిల్లర్ అసోసియేషన్ భవన్‌లో సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ, గతంలో ఉన్న వేతనంపై రూ.2500 వేతనం ఆధారంగా పెంచాలని కార్మికులకు అలవెన్సులు ఇవ్వాలని కోరారు. గతంలో ఉన్న వేతనంపై రూ.2000 పెంచడానికి మిల్లర్స్ అసోసియేషన్ సంఘం నాయకుల సిద్ధపడగా ఒప్పుకోలేదు.దీంతో సమావేశం వాయిదా పడింది.ఈ కార్యక్రమంలో టీఎస్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శీతల రోషపతి, కంకణాల రామయ్య శ్రీను ,ఇతర కార్మిక సంఘాల నాయకులు రైస్ మల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, కుక్కడప్పు రామ్మోహన్‌రావు, రామ్మోహన్‌రావు, మట్టపల్లి వెంకటనారాయణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న గ్యాస్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ డిమాండ్ చేశారు.గరిడేపల్లిలో శనివారం నిర్వహించిన మండల అంగన్వాడీ టీచర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేండ్లుగా గ్యాస్ బిల్లులు రాక అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు వారి వేతనాల నుంచి చెల్లిస్తూ కాలమెళ్లదీస్తున్నారని, అయినా ఈ ప్రభుత్వం గ్యాస్ బిల్లు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు అంగన్వాడీటీచర్లకు కనీస వేతనం రూ.18000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ ఆ హామీని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. గ్యాస్ బిల్లులతో పాటు అంగన్వాడీ కేంద్రాల నిర్వహించే అద్దె భవనాలకు ఇవ్వాల్సిన అద్దెలు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఈవెంట్స్ బిల్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్‌కి రూ.3లక్షలు, ఆయాలకు రూ.2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కొంతకాలంగా సెల్‌ఫోన్లతోనే డేటా మొత్తం ఆపరేటింగ్ చేస్తున్నారని, అంగన్వాడీ టీచర్లకువెంటనే ల్యాప్‌టాప్‌లను అందించాలని, వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీ టీచర్, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎం పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని ఏవీఎం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రిగా గ్రీష్మితారెడ్డి, ఉపముఖ్యమంత్రిగా బి ఆదోనిక, మంత్రులుగా వై. జయశ్రీ, కమల్ సాత్విక్ రెడ్డి, విపుల్ సాత్విక్ రెడ్డి పాత్రలను ధరించారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల అడ్మినిస్ట్రేటర్ జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మదర్‌థెరిస్సా పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక మదర్‌థెరిస్సా పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా 8, 9 తరగతుల విద్యార్థులు ఎమ్మెల్యేలుగా,ప్రిన్సిపాల్‌గా,వైస్‌ప్రిన్సిపాల్‌గా, హెచ్‌ఎంగా వ్యవహరించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన చిన్నన్ సురేష్, సుధీర్, సజీవ్, రాజేష్, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో పాఠశాల విద్యార్థుల చేత సైన్స్ ఉపాధ్యాయుల సలహా మేరకు పాఠశాలలో నూతన ఆవిష్కరణలకు శనివారం శ్రీకారం చుట్టారు. విద్యార్థుల చేత అనేక ప్రయోగాలు చేయించి అందర్నీ ఆకట్టుకునేలా చేశారు.ఈ ప్రయోగాలు రైన్ వాటర్ హార్వెస్టింగ్ బేబీ ఫార్మేషన్ కిడ్నీస్ వర్కింగ్, లంగ్స్ వర్కింగ్ మోడల్స్, చంద్రయాన్ ఉపగ్రహాలు మోడలు తయారు చేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ నక్క కృష్ణయ్య, ఈ.మాధవి,టి.రాణి, హమీద్,పి.రాజు,ముంతాజ్‌బేగం, అశోక్, సైన్స్ టీచర్స్ మేఘన, సుష్మాస్వరాజ్, జి.మాధవి, లక్ష్మి, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

తంగడపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులుగా సరస్వతి, హర్షింద్, బాలాజీ, శివకుమార్, నానికృష్ణ, దీక్షిత, ధనుంజయ, శివప్రసాద్ బాధ్యతలు నిర్వర్తించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏపీసీ చైర్‌పర్సన్ జహంగీర్‌బీ, ఉపాధ్యాయులు రాధిక, మంజుల, శ్రీరాములు, ప్రసన్నరాణి, అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, వసంత పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మొదలైన కరెంటు కష్టాలు

- పీఏసీఎస్ మాజీ చైర్మెన్ నక్క చంద్రశేఖర్

నవతెలంగాణ-నాంపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరెంటు కష్టాలు మొదలయ్యాయని బీఆర్ఎస్ నాయకులు, నాంపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మెన్ నక్క చంద్రశేఖర్ విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు లేవని 24 గంటలు కరెంటు వచ్చేదని అన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో, తెలియడం లేదని, వేళా పాల లేని అప్రకటిత కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మార్చి మాసంలోనే ఇలా ఉంటే ముందు ముందు ఏప్రిల్, మే, మాసాలలో కరెంటు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం స్పందించి గతంలో లాగా కేసీఆర్ పాలనలో అందించిన విధంగా నిరంతరం కరెంటును అందించి ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బెల్లి సత్తయ్య, మండలం యువ నాయకులు బుడిగపాక గోవర్ధన్, గౌరు కిరణ్, గంజి సంజీవ, ఎదుళ్ళ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

నవతెలంగాణ -చండూరు

నిరుపేద ప్రజలకు ప్రతినెల అందిస్తున్న సరుకులు గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం అని లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు సంగు జానయ్య అన్నారు. శనివారం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలో 15 వ నెల పంపిణీ చేశారు. ఈ నెల నుండి మరొక పది మందిని పెంచి మొత్తం 30 మందికి నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో, సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మెన్ ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్ ఏను వెంకట్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

కరాటే విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

గత నెల 28వ తేదీన మిర్యాలగూడలోని మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా సినీ హీరో కరాటే లెజెండ్ హన్షి డాక్టర్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్ట్ ,సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అరాచకాలను రూపుమాపాలంటే కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థిని అభినందించారు. తదుపరి షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ అండ్ డైరెక్టర్ నాంపల్లి కనకారావు కరాటే లెజెండ్ హన్షి డాక్టర్ సుమన్ తల్వార్ ను సన్మానించారు. కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో గుండెగోని కార్తికేయ ఎల్లో బెల్ట్ సాధించారు. బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థిని సుమన్ షోటోఖాన్ ఫౌండర్ బూడిద సైదులు అభినందించారు. బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థిని గుండెగోని సంపత్ గుండెగోని నందిని అభినందించారు. షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ అండ్ డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7వతరగతి డాన్ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ ఇలాగే ప్రతిరోజు సాధన చేస్తూ బ్లాక్ బెల్ట్ వరకు చేరుకోవాలని అన్నారు. ఆత్మరక్షణకై మార్షల్స్ ఎంతో అవసరమని అన్నారు. అలాగే ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థిని అభినందించారు.

ఆడపిల్లల పెండ్లిండ్లకు కంచర్ల బ్రదర్స్ ఆర్థికసాయం

చిట్యాల:చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఇటీవల పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన తల్లిదండ్రులకు పెళ్లి కానుకగా వేముల నీలమ్మ 50 వేలు. కమ్మలపల్లి సునీత 30000. పాలకూరి నీలమ్మ 50,000 రూపాయలను నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఆయన సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి పంపించిన ఆర్థిక సహాయాన్ని శనివారం రోజున బి ఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి యాదగిరి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో కష్టపడే వారికి మా సహకారం

నవతెలంగాణ-తుర్కపల్లి



నేర్చుకో, సంపాదించు, సేవ చేయి అనే నినాదంతో సామాజిక బాధ్యతగా మా వంతు సహాయంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని భవిష్యత్తులో నిజంగా కష్టపడే వారికి మా సహకారం ఎప్పుడూ ఉంటుందని,జైటెక్ ఇండియా సంస్థ అధినేత -డాక్టర్ కస్తూరి శివప్రసాద్ అన్నారు.తుర్కపల్లి మండలంలో తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల శనివారం జరిగిన కార్యక్రమంలో జై టెక్ ఇండియా సంస్థ అధినేత డాక్టర్ కస్తూరిశివప్రసాద్ జనవరి నెల ఢిల్లీలో జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 (జనవరి 10-12,) లో పాల్గొన్న మోడల్ స్కూల్ విద్యార్థులు లునావత్ అఖిల్,బాణోత్ తరుణ్ లను జ్ఞాపికతో సన్మానించి ఒక్కొక్కరికి రూ.5వేల పారితోషికం ఇచ్చారు.మరిన్ని నూతన పరిశోధనల ఆవిష్కరణ నిమిత్తం ప్రోత్సాహకంగా రూ.50వేలు గైడ్ టీచర్ కోట నవీన్‌కుమార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా జైటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత డాక్టర్ కస్తూరి శివప్రసాద్ మాట్లాడుతూ.. జాతీయస్థాయి యూత్ ఫెస్టివల్లో విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ నానో ట్రాక్టర్ మోడల్ స్కూల్ నుంచి వెళ్లడం అభినందనీయమని గైడ్‌టీచర్ నవీన్‌కుమార్‌ను అభినందించారు.నూతన ఆవిష్కరణలను తాము ప్రోత్సహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, జైటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బృందం పుల్లయ్య,కుర్మయ్య రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయవంతంగా కొనసాగుతున్న కంటిచూపు పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం టీం ద్వారా పాఠశాల విద్యార్థులకు కంటిచూపు పరీక్షలు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా 34,400 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించగా, వారిలో 2,785 మంది విద్యార్థుల్లో రీఫ్రాక్టివ్ ఎర్రర్స్ (కంటి చూపు లోపాలు) గుర్తించబడ్డాయి. కంటి చూపులో లోపం ఉన్న విద్యార్థులకు జీజీహెచ్ భువనగిరిలో రీ-స్క్రీనింగ్ నిర్వహించి తుది నిర్ధారణ చేస్తున్నారు. ఇప్పటివరకు 1,205 మంది విద్యార్థుల రీస్క్రీనింగ్ పూర్తయింది.ఇంకా మిగిలిన విద్యార్థుల పరీక్షలు వేగంగా కొనసాగుతున్నాయి.

జాతీయ అంధత్వ నియంత్రణ

శనివారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ భువనగిరిలో జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమం సంయుక్త సంచాలకులు డాక్టర్ మోతిలాల్‌నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్క్రీనింగ్‌లో దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు అవసరమైన వైద్య సహాయంతో పాటు ఉచితంగా కళ్లజోడు పంపిణీ చేస్తామన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో ఈ ప్రక్రియలో భాగస్వాములు అయినట్టు తెలిపారు. పిల్లల దృష్టి లోపాలను ముందుగానే గుర్తించడం ద్వారా వారు విద్యా జీవితంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కంటిచూపు లోపాలను నిర్లక్ష్యం చేయడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపనుందన్నారు.ఈ స్క్రీనింగ్ ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం మార్చి 15, 2025 వరకు కొనసాగుతుందన్నారు. ఇప్పటికీ పరీక్షలు చేయించుకొని విద్యార్థులు నిర్దేశిత సమయానికి పరీక్షలు చేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కె టీం వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-మునుగోడు



పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజ్యాధికార సాధన సభ కు ఆయన హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది వికలాంగులు అనేక సమస్యలతో చాలీచాలని పింఛన్లతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజాపాలన పేరుతో పబ్బం గడుపుకుంటూ అడుగడుగునా వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని మండిపడ్డారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పింఛన్లు 6000 కు పెంచుతామని , ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని , రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి వికలాంగుల ను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వడంతో పాటు ఆర్టీసీలో 100% ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుడినే మంత్రిగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న పాప మత్స్యగిరి, మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు, మండలం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య , చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న చండూరు మండలం ఉపాధ్యక్షులు రవి, మునుగోడు మండల నాయకులు ఈదా పరమేష్, మహిళానాయకురాలు షాహిని పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని నెమిలకాల్వకు చెందిన గాదె రామకృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో మృతుని కుటుంబానికి అదే గ్రామానికి చెందిన స్వామి వివేకానంద లారీ ఓనర్స్,డ్రైవర్స్ అసోసియేషన్ సౌజన్యంతో రూ.50 వేల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు గాదె వెంకటేష్, మాజీ సర్పంచ్ వంగాల భిక్షపతిగౌడ్, వంగాల గోపిగౌడ్, గద్దం వెంకటేష్,సాయి, నిలుగొండ వెంకటేష్,శ్రీనివాస్, వంగాల మహేష్, నాగ రాజు, ఢిల్లీ రవి,బందెల రాజు, రాజుకుమార్, పిట్టల ఐలేష్, అశోక్, గొలను కొండ సాయి, రమేష్,మచ్చగిరి,శివ,రాము, హరిక్రిష్ణ పాల్గొన్నారు.

మీనాక్షి నటరాజన్ వ్యాఖ్యల పట్ల హర్షం

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని సూచించడం పట్లఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు . ఆమె చేసిన ప్రకటన పార్టీ కోసం పనిచేస్తున్న వారికి ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ

గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలన పై కళా ప్రదర్శన

నవతెలంగాణ-తిరుమలగిరి

సూర్యాపేట కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ కళాబృందం చే పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా, సారా నిషేధం పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్,పాక ఉపేందర్,మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల యందు శనివారం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు విద్యాశాఖామంత్రిగా, ఏమ్మెల్యేగా ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ పాత్రలలో చాలా చక్కగా అభినయం చేశారు. ముఖ్యంగా విద్యా శాఖా మాత్యులుగా పల్లిల్ తేజశ్రీ , శాసన సభ్యులు గా మురారిశెట్టి చరణ్ తేజ చాలా చక్కగా అభినయం చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కసిరెడ్డి అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సి ఎచ్.కవిత, కే.సత్యనారాయణరెడ్డి, ఎన్.వెంకట్రామనర్సయ్య, బి.సౌమ్యబాయి, టి.రవీందర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా సమస్యల పై అధికార పార్టీ ఎమ్మెల్సీగా ఉండి కూడా ప్రశ్నిస్తున్నాడనే అక్కసుతో తీన్మార్ మల్లన్న పై కుట్రలో భాగంగా కుంటి సాకు చూపుతూ సస్పెండ్ చేయడం అన్యాయమని తక్షణమే ఎత్తివేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ దక్షిణ తెలంగాణ కో-ఆర్డినేటర్ అనంతుల మధు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పై, అగ్ర నాయకత్వం పై అనేక సార్లు దుర్భాషలాడిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి వాళ్ళ పై ఏనాడూ స్పందించని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించే గొంతుక అయిన తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్సీగా ఉండి ప్రజా సమస్యల పై, బహుజన ప్రజల న్యాయమైన హక్కుల పై, రాజ్యాధికార వాటా పై ప్రభుత్వ లోపాల పై నిరంతరం గళం విప్పుతున్న మల్లన్న పై సస్పెండ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్వపరిపాలన దినోత్సవం దోహదపడుతుందని పాఠశాల కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి- సుజిత లు తెలిపారు.శనివారం స్థానిక మోంటిస్సోరి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులకు కూడా సమాజంలో ఎలా వ్యవహరించాలో తెలిసి వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు రాష్ట్రపతిగా చందన, ప్రధాన మంత్రిగా సిద్దు, ముఖ్యమంత్రిగా రిషిక్, ఉప ముఖ్యమంత్రిగా కార్తీక్ రెడ్డి, విద్యాశాఖ మంత్రిగా ఆర్ శ్రీజ, హెూం మంత్రిగా షణ్ముఖ, ఎంపీలుగా జాన్సన్, చరణ్, సంతోష్, ఎమ్మెల్యేలుగా కౌశిక్ రెడ్డి, శివానంద్, వంశీ, కలెక్టర్ గా జోత్స్న, జాయింట్ కలెక్టర్ గా పూజిత, డీఈవోగా డి శ్రీజ, ఎంఈఓ గా హర్షిత, ప్రిన్సిపాల్ గా మని నారాయణ్, వీరితో పాటు ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులుగా ,నాన్ టీచింగ్ సిబ్బందిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం సుధాకర్ రెడ్డి, సాగర్, వెంకటేశ్వర్లు, భాస్కర్, దేవేందర్, వెంకటేశ్వర్లు, వెంకన్న ,చంద్రకళ, రాజశ్రీ, ఉషా, స్రవంతి, జానకి, సునిత, ఇందిరా,సుమ, కల్యాణి, ప్రమీల,సుమలత, నిర్మల,సైదమ్మ, భిక్షపతి, సౌందర్య సోని, ప్రియాంక, పద్మ ఝాన్సీ,సుమలత తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరులకు ఘననివాళులు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఆధ్వర్యంలో మాదిగ అమరుల చిత్రపటాలకు శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజుమాదిగ,ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ మాట్లాడారు.ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ వైఖరికి నిరసనగా గాంధీభవన్‌పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశత్తు కాలి తీవ్ర గాయాలతో మర్చి 1వ తేదీనమరణించడం జరిగిందని తెలిపారు.వారి ఆశయ సాధనకై తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సామాజిక వెనుకబాటుతనం, జనాభా నిష్పత్తి ప్రకారంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో చట్టం చేసి వెంటనే రాష్ట్రంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ సబాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కంభంపాటి శ్రీనివాస్, కర్ల కాంతారావు, గంధం పాండు, గంధం యాదగిరి, చీమ శ్రీనివాసులు ఎస్సీ వర్గీకరణ విజయాన్ని త్యాగధనులైన మాదిగ అమరవీరులకు ఉద్యమకారులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోదాడ పట్టణ నాయకులు నెమ్మాది అబ్రహం, చడపంగు రాజా, అమరబోయిన కనకారావు, కలకొండ కరుణాకర్ , మీసాల చరణ్, ఏపూరి శ్రీను, మాడుగుల రాహుల్, ముదిగొండ నాగేష్, తడికమల్ల వీరబాబు, కరిష రఘు, ములకలపల్లి మల్లేష్, కుడుముల వెంకట్, గండు ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని దాచారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీనా రాణి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థుల్లో సమయపాలన, పని నైపుణ్యం వంటి సుగుణాలను పెంపొందించుకోవాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య యాదవ్, యడవెల్లి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓగా గంధం దీక్షిత ప్రధానోపాధ్యాయురాలుగా రమ్య శ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

మార్చి తొమ్మిదో తేదీన హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో స్థానిక క్రాస్ రోడ్ నందు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి సంఘం తుంగతుర్తి నియోజక వర్గం కన్వీనర్ వంగరి బ్రహ్మం నేతృత్వం లో కరపత్రికను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు హాజరై పద్మశాలియులు మండల పరిధిలోనుంచి పెద్ద సంఖ్యలో హాజరై మన బలం ప్రభుత్వాలకు చూపించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో మన వాట పొంది రాజ్యాధికారం కోసం ఒత్తిడి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు చింతకింది మురళీ,ప్రధాన కార్యదర్శి మహేశ్వరం అభిలాష్,ఉపాధ్యక్షులు ఎలె అంజయ్య, కోశాధికారి గజ్జెల ఉపేందర్,జిల్లా, మండల పద్మశాలి సంఘం నాయకులు నాయకులు గంజి ప్రవీణ్ కుమార్,చింతకింది సోమనారయాణ, దుస్స రామ్మూర్తి, వంగరి సోమ కృష్ణ, వంగరి సోమయ్య,మద్దూరి ఉమేష్, వీరబత్తిని మల్లయ్య, మంచే అంబదాస్, రాపోలు కొండయ్య,మద్దూరి కృష్ణ మూర్తి, ఎంగందుల రవి,మద్దూరి వెంకన్న, గడదాసు చంద్రమౌళి మూడ వెంకన్న, దుస్స వేణుగోపాల్, సుంకి వీరాస్వామి, వంగరి వెంకన్న, అమృతం రాజు,వంగరి ఉపేందర్, వెంగలి మధు, మద్దూరి శేఖర్,వీరబత్తిని మురళీ, కోట రాములు, రాపోలు వెంకన్న, మద్దూరి రాములు, వంగరి కిషన్,వంగరి రమేష్, కృష్ణ,అక్కల కొండయ్య,పెద్ద సోమయ్య, శంకరయ్య, కోమటి శేఖర్ పాల్గొన్నారు.

నల్లకోటు పైన నల్ల చట్టాల ప్రయోగం

నవతెలంగాణ-నేరేడుచర్ల



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'అడ్వకేట్ ఎమెండ్‌మెంట్ బిల్లు 2025 బిల్లు పూర్తిగా అడ్వకేట్ల హక్కులను హరించే విధంగా ఉండడమే గాక న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉందని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, న్యాయవాది, చిత్రం విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటూ, న్యాయ వ్యవస్థను నియంత్రించే విధానాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధపడాలని న్యాయ వాదులకు ఎవరైనా అడ్వకేట్‌కి మూడేళ్ళ శిక్ష పడి, హైకోర్టు గానీ సుప్రీంకోర్టు గానీ శిక్షను ఖరారు చేసినట్లయితే అతని బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు అవుతుంది అనే సవరణ చాలా కఠినంగా ఉందని పేర్కొన్నారు. ఇంతటి కఠిన నిబంధనలు ఉన్న నల్ల చట్టాలు ప్రయోగం న్యాయవ్యవస్థ మనుగడకే ప్రశ్నార్థకమని తక్షణమే ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. అడ్వకేట్స్ బార్ అసోసియేషన్లు క్రింది కోర్టులలో అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి ఏర్పడిన స్వతంత్ర సంస్థలు. ఇప్పటికే వాటి ఎన్నికలను క్రమబద్ధీకరించే పేరుతో, అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ నియంత్రణ కోసం, బార్ అసోసియేషన్ల పైన బార్ కౌన్సిళ్ళు కొంత ఆధిపత్యం తీసుకున్నాయి... ఇప్పుడు ఈ అడ్వకేట్ ఎమెండ్‌మెంట్ బిల్లు సవరణల ద్వారా బార్ అసోసియేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని తెలిపారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఇప్పటికే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపింది. న్యాయవాదుల స్వతంత్రతను, హక్కులను, న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోవడానికి అదే విధంగా న్యాయ వాద రక్షణ చట్టం సాధించడానికి ప్రతి బార్ అసోసియేషన్ పూనుకోవాలి. ప్రతి న్యాయ వాది కదలాలి లేనిపక్షంలో న్యాయ వ్యవస్థ తన ఉనికిని కోల్పోవలసి వస్తుందని తెలిపారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఈ విషయమై శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందని,దీంతో రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.నేటికి రాష్ట్రంలో వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని,షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైతుబంధు మూడెకరాల వరకు వేశామని ప్రకటన చేస్తున్నా అరెకరం, ఎకరం ఉన్న వారికి కూడా చాలా మందికి డబ్బులు జమ కాలేదన్నారు.కొనుగోలుకేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని నెలలు గడుస్తున్నా రూ.500 బోనస్ నేటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్చికి క్వింటాకు రూ.25 వేలు అందించే విషయంలో ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. పీఏసీఎస్‌లలో దొడ్డురకం యూరియా, పురుగుమందులు సరిపడా అందుబాటులో లేవన్నారు. ఈకార్యక్రమంలో కౌలుదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్,పీఏసీఎస్ డైరెక్టర్ ఇందిరా లక్ష్మి, రైతుసంఘం నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల వెంకన్న,గణపవరపు శ్రీను,చిన్నం వీరమల్లు, పంగా వెంకటి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఇందిరమ్మఇండ్లు కేటాయించే విషయంలో ముందు ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని సీఐటీయూ గరిడేపల్లి పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు.మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గూడులేని ప్రతి కార్మికుడికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. ఇంటి స్థలం లేని వారిని కూడా గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, అటువంటి లబ్దిదారులకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం నిరుపేద కార్మికులకు ఉపాధి కల్పించాలని, పేద కార్మికుల పిల్లల ఉన్నతచదువులను ఉచితంగా చదివించి వారికి చేయూత అందించాలని కోరారు. కార్మికుల కుటుంబాలకు చెందిన ఆడపిల్లల పెండ్లికి లేబర్ కార్డు ద్వారా రూ.లక్ష అందించాలని, పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పనుల కోసం కార్మికులు ఉండి వేచి చూసే అద్దాలను గుర్తించి అక్కడ షెడ్లు వేసి, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మికులు వంగూరు ఉపేందర్, ఎస్‌కె.సైదా హుస్సేన్, ఎం.వెంకన్న, రాజు, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అందరి ఆదరాభిమానాలు పొందిన వ్యక్తి శ్రీనివాసరావు

నవతెలంగాణ-చిలుకూరు

అందరి ఆదరభిమానాలు పొందిన వ్యక్తి ఓరుగంటి శ్రీనివాసరావు అని ఎంపీడీఓ హరిసింగ్ అన్నారు. శనివారం మండలంలోని బేతవోలు గ్రామపంచాయతీలో వాటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఓరుగంటి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన బేతవోలు గ్రామంలో నిరంతరం ప్రజలకు ఓటర్ అందిస్తూ అందరి ఆదరభిమానాలు పొందారన్నారు. అటువంటి వ్యక్తి పదవి విరమణ పొందడం సహజమేనన్నారు.ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగికి అయిన రిటైర్మెంట్ అనేది ఉంటుందన్నారు .అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బేతవోలు గ్రామం పొలిటికల్‌గా ఉన్నప్పటికీ కులమత బేధాలు లేకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకుల ఆదర అభిమానాలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రతాప్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి దాసోజు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ ,నాగయ్య, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, ఎంపీటీసీ వట్టికూటి ధనమూర్తి, కాంగ్రెస్ మండల నాయకులు ముస్కుల వీరారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బిట్టు అంతయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి పాల్గొన్నారు.

రైతులకు వెంటనే రుణమాఫీ మంజూరు చేయాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణం రాజీవ్‌నగర్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గద్దెనక్కి సంవత్సరన్నర కావస్తున్న నేటికీ రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. వ్యవసాయ పెట్టుబడులకు కానీ కౌలు రైతులకు రుణం చెల్లించుటలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళాసంఘం నాయకురాలు నక్కకుమారి, అరుణ, సీఐటీయూ నాయకులు ఎం.ముత్యాలు, దాసరి శ్రీనివాస్, గోపి, వెంకటేశ్వర్లు, సాయి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులను గుర్తించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కవులు రైతులను గుర్తించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ విమర్శించారు. శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ హామీలే తప్ప ఆచరణకు నోచుకోలేదని విమర్శించారు దీనివల్ల రాష్ట్రంలోని కౌలు రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.ఈ విషయాలన్నింటిపై చర్చించడానికి ఈనెల మూడవ తేదీన కోదాడలోని ఎల్ఐసీ ఏజెంట్ల ఫెడరేషన్ కార్యాలయంలో సమావేశం ఉంటుందన్నారు.సమావేశానికి రాష్ట్ర కౌలుదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు భోగాల హిమవంతరావు, ప్రధానకార్యదర్శి పస్యపద్మ హాజరుకానున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో కవులు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, ఎల్లావుల రాములు, మామిడి నర్సయ్య, బంటు శ్రీనివాస్,ఎల్లావుల రమేష్,కుడితొట్టి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మెమోంటో బహూకరణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వెస్లీ మొదటిసారిగా శనివారం నల్లగొండ కు వచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ జాన్‌వెస్లీకి మెమోంటో బహుకరించారు.

ప్రభుత్వ పాఠశాలల మధ్య భాగస్వామ్యం, సమన్వయం ఉండాలి



నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్‌నగర్ విద్యార్థులతో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు,కొండా వెంకటేశ్వర్లు బృందం టీన్వింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడారు. ఆయా పాఠశాలలో విద్యాబోధన,తరగతి గదులు,బోధనా పద్ధతులు, విద్యా సామర్థ్యాలు, పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు,లైబ్రరీ,సైన్స్ ప్రయోగ శాలలు, ఆట స్థలం, విద్యార్థుల క్రమశిక్షణ, ప్రభుత్వ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ప్రత్యేకతల గురించి సందర్శించిన బృందానికి చూపించి తెలియజేశారు.కార్యక్రమ నిర్వహణ ద్వారా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కోసం మెరుగైన విధానాలు రూపకల్పనకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ బాలుర కోదాడ ఇన్‌చార్జి హెచ్ఎం మీనాక్షి, ఉపాధ్యాయులు పద్మావతి, బడుగుల సైదులు, మస్తాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల్లో నిర్వహిస్తున్న అఖండ జ్యోతికి స్థానిక పాత వివేరా హోటల్ వద్ద శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు.ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిస్కుంట్ల సత్యనారాయణ, భాషబోయిన రాజేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.

సాయి కృష్ణవేణి పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి



మండల కేంద్రంలోని సాయి కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిగా లికేష్, మండల విద్యాధికారిగా శశాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ గా యమునా, కరస్పాండెంట్ గా లిప్సీ, పిఈటి గా ప్రణవిత్ రెడ్డి, ఇతర విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలుగా పాత్రను పోషించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కుంభం జయవర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ కుంభం పద్మ ప్రిన్సిపల్ బాలు, ఉపాధ్యాయురాలు పద్మా, వాణి, రేణుక, శివరాణి, ధనలక్ష్మి, స్వాతి, శిరీష, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి. చిన్న కాపర్తి ప్రభుత్వ పాఠశాల లో స్వపరి పాలన దినోత్సవం కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజకీయ నాయకుల అధికారుల ఉపాధ్యాయుల వేషధారణలలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి సైదా నాయక్, ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, రాధా, కందిమల్ల యశోదర రెడ్డి, కైలాస్ లచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్, విజయలక్ష్మి ,బ్రహ్మయ్య, యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష ,బుచ్చయ్య, చిన్న కాపర్తి లో గీత, గోపాల్ రెడ్డి, బాలయ్య, బాలకృష్ణ ,హసరఫ్, మాధవి, చంద్రశేఖర్ ,గఫార్ ,ఎం అశోక్ రెడ్డి, ఎం ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శేఖర్ స్టూడియో అండ్ మిక్సింగ్ యూనిట్ ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణ కేంద్రంలో శనివారం మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి శేఖర్ స్టూడియో మిక్సింగ్ యూనిట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ శ్రీపతి గణేష్, పుట్ట మోహన్‌రెడ్డి, నార్కట్‌పల్లి ఫోటో స్టూడియో అసోసియేషన్ అధ్యక్షులు కన్నెబోయిన నరసింహ, వెంకట్ రెడ్డి బొబ్బిలి రాజా గౌడ్,ఆదిమల్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కల్లేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-దామరచర్ల



మండలం లోని కల్లేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు ,ఉపాధ్యాయులు గా పాత్రలు పోషించారు. అత్యుత్తమ మా పాత్రలు పోషించిన వారికి మండల ఉద్యాధికారి బాలాజీ నాయక్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, గురువారెడ్డి, కవిత, శ్రీనివాస్ నాయక్, సయ్యద్ పాషా, లక్ష్మారెడ్డి, నాగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

నేడు జిల్లాస్థాయి 10వ తరగతి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దామరచర్ల



ఆదివారం జరిగే జిల్లా స్థాయి ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ కోరారు. దామరచర్ల జెడ్పి ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ కరపత్రాలను శనివారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దామరచర్ల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ను విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి,వెన్నుతట్టి విద్యార్థులను ప్రత్సాహిస్తూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులందరూ అగ్ర భాగాన నిలబడాలని, త్వరలో మీకు రానున్న వార్షిక పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా పబ్లిక్ పరీక్షలకు ముందుగా ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ మిమ్మల్ని సిద్ధం చేసేందుకు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ని నిర్వహిస్తు .ఈ టాలెంట్ టెస్ట్ అన్ని మండల కేంద్రంలో నిర్వహిస్తున్నాము. అని అన్నారు.పాల్గొన దల్చిన వారు 9948494730 ఈ నంబర్ ను సంప్రదించ గలరని అన్నారు. ఈ కార్యక్రమంలో భార్గవ్ సురేష్ మణికంత కార్తీక్ మౌనిక అశ్విని అఖిల పూజ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ కళాశాలలో ఉదయ ఉత్సవ్ 2025 ఈవెంట్

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులు విద్యలు మెరిట్ సాధించడంతోపాటు జనరల్ నాలెడ్జ్ ఉన్నట్లయితే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని నవభారత్ కళాశాల చైర్మెన్ డాక్టర్ వి సుకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం భువనగిరి పట్టణంలోని ఏఆర్.గార్డెన్‌లో శ్రీ నవభారత్ డిగ్రీ పీజీ కళాశాలల ఉదయఉత్సవ్ 2025 ప్రోగ్రాం నిర్వహించారు.కళాశాల కరస్పాండెంట్ ఎం.సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరాలంటే ప్రణాళికాబద్ధంగా ఇష్టంతో చదవాలని కోరారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు సంపాదించి పెట్టాలని కోరారు. డైరెక్టర్ పి.నరసింహారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ యువత ప్రయత్నిస్తే సాధించనిది అనేది ఉండదని గుర్తు చేశారు. యువత ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ మార్గంలో శ్రమిస్తే జీవితంలో గొప్ప వ్యక్తులుగా స్థిరపడతారని తెలిపారు. విద్యార్థులు ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చాల గొప్పగా అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్,అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్,అధ్యాపకులు పద్మ, శ్రీధర్, స్వామి, భరద్వాజ్, సంతోష్, వెంకన్న, సాత్విక, స్పందన, భావిక, ధరణి, క్రాంతి, శ్రీకాంత్, శ్రవణ్, సునీల్, రఫీ, ప్రసన్న, మౌనిక, వెంకటేశ్, ఆంబిక,పరిపూర్ణ పూలచంద్, నరేందర్, బాలకృష్ణ, ప్రశాంత్,కల్పన పాల్గొన్నారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని ప్రాధమికొన్నత పాఠశాల పోతునూరు యందు విద్యార్థులు స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహిం చుకున్నారు. విద్యాశాఖ మంత్రి గా చింతల హర్షిత, పార్లమెంట్ సభ్యులుగా చింతల రూత్విక్, శాసనసభ్యురాలుగా బొడ్డు మానస, జిల్లా కలెక్టర్ గా దున్న యశ్వంత్, జిల్లా పరిషత్ చైర్మన్‌గా బొడ్డు రాజ్ కుమార్, జిల్లా విద్యాశాధికారి గా అశ్విని, మండల విద్యాధికారి గా తగరం రవిచందన, మండల అభివృద్ధి అధికారిగా భవాని, మండల రెవిన్యూ అధికారిగా శ్రీజ, సర్పంచ్ గా తగరం సుశాంత్, విద్యాకమిటి చైర్మన్‌గా తగరం గౌతమ్, ప్రధానోపాధ్యాయులుగా దున్న శివ కుమార్, క్రీడా ఉపాధ్యాయులు గా జిల్లా దనేష్, ఉపాధ్యాయులుగా జయరాజ్, అఖిల్, రేశ్వంత్, సాయికుమార్, బొడ్డు అఖిల్, రేవంత్, మానస తమ తమ విధులు ఒకరోజు విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్, రామమూర్తి, మెహజాభి, గులాం అంజాద్, అంజూమ్ అరా, ధర్మారెడ్డి, అనిత, సైదమ్మ, మల్లమ్మ, మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మి, బిల్ కలెక్టర్ మదన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌ల్లి

పట్టణంలోని నేషనల్ హైవే 65 లోగల ఐఓసిఎల్ పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన త్రిపుర ఫ్యామిలీ రెస్టారెంట్‌ను శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పుల్లెంల అచ్చాలు ,సట్టు సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ ,వడ్డే భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి ,ఎండి సర్వర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నార్కట్ పల్లి మండలం తొండ్లయి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు దంతూరి శంకర్ ఇటీవల తాటి చెట్టు ఎక్కి కల్లు తీయుచుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై పాముకాటుకి గురై అక్కడికక్కడే పడి మృతి చెందడం జరిగింది. వారి మృతి విషయాన్ని కుటుంబ పరిస్థితిని గ్రామ ఉపాధ్యక్షులు పల్లె స్వామి, మృతుడి మేనమామ డెంకెల కృష్ణమూర్తి గారు వెంటనే వెలిమినేడు వాస్తవ్యులు కన్న సంస్థ ప్రతినిధి నాతి కాటమయ్య గారికి వివరించడం , విషయాన్ని కన్నా అమెరికా వారికి తెలియజేయడం, వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం తక్షణ అందించడం జరిగింది. అట్టి ఆర్థిక సహాయాన్ని ఈరోజు మృతుని భార్య దంతూరి మౌనికకి కానా ప్రతినిది నాతి కాటమయ్య , నల్గొండ అధ్యక్షులు కొండా వెంకన్న, గ్రామ గౌడ అధ్యక్షులు ముద్దం స్వామి, ఉపాధ్యక్షులు పల్లె స్వామి, పల్లె చంద్రమౌళి, రేగులగడ్డ సత్యనారాయణ(రిటైర్డ్ టీచర్) , డెంకెల కృష్ణమూర్తి అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న మాట్లాడుతూ ఈ పరిస్థితులలో ఆర్థికంగా వెనుకబడిన గీత కార్మికుడు దంతూరి శంకర్ కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారు విషయం తెలుపగానే స్పందించి ఆర్థిక సాయం అందించినందుకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు జిల్లా సహా కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల గోపాల్ తరపున కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారి సేవలు కల్లు గీత కార్మికుల కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు చంద్రయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నందికొండ ముస్లిం మైనార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం నాడు ఎన్నుకున్నారు. ఈఈ/25 మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నందికొండ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నూతన నువ్వు అలా పెంట 31 తర్వాత హనాలు పెట్రోల్ అధ్యక్షులుగా సయ్యద్ షబ్బీర్, ఉపాధ్యక్షులు గా షేక్ గౌస్, కార్యదర్శిగా షేక్ అస్గర్ లు ఎన్నికయ్యారు, సంయుక్త కార్యదర్శిగా సుభాని, కాసిం(చంటి), అబ్దుల్ గని , కోశాధికారిగా రహమత్ అలీ, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ముజ్జు బాయ్, కాసిం(వాటర్ ప్లాంట్), నజీర్ (బిల్డర్), ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లుగా నజీర్, షరీఫ్, అన్వర్ కమిటీ అడ్వైజర్లుగా ఇక్బాల్, హమీద్ ఎన్నికయ్యారు, ఈ కార్యక్రమంలో నందికొండ ముస్లిం మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన మాజీ శాసనసభ్యులు చిరుమర్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బద్దం రాంరెడ్డి అత్తగారు, అమ్మనబోల్ మాజీ సర్పంచ్ బద్దం వరలక్ష్మి మాతృమూర్తి దశదినకర్మకి .జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.